


శుక్రవారం 31 జూలై 2026 పేజీలు : 8

# భారీ వర్షాలపై అప్రమత్తమైన పోలీసులు వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన



జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అప్రమ త్తమైంది. మంచిర్యాల జోన్ పరిధిలోని పాత మంచిర్యాల ప్రాంతంలోని రాళ్లవాగును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భారీ వర్షాలకు రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుం డటంతో పాత మంచిర్యాల ప్రాంతానికి రాకపోకలు నిలిచిపో యాయని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమా దకర ప్రాంతాలను పూర్తిగా మూసివేసి, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని, మరికొన్ని ప్రాంతాల్లో రాకపో కలను పూర్తిగా నిలిపివేశామని చెప్పారు.

# రాబోయే 12 గంటలు జిల్లాలో రెడ్ అలర్ట్

జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేప ధ్యంలో ప్రజలు, అధికారు లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురు వారం తాంసి మండలం భీమన్న వాగు కల్వర్టు ప్రాంతాన్ని, మత్తడి వాగు ప్రాజెక్ట్ ను ఎస్పీ అఖి ల్ మహాజన్ తో కలిసి ఆయన పర్యటిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల వేళ ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో గత 24 గంటల్లో సగటున 60 మి.మీ వర్షపాతం నమోదైందని,





# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

- ఉప్పొంగి వంతెనల పై నుండి పారిన వాగులు, వంకలు
- వరదలకు నిండిన చెరువులు
- అనేక చోట్ల స్తంభించిన జన జీవనం, రాకపోకలు
- వందలాది ఎకరాల్లో కొట్టు కుపోయిన పంటలు
- పలు చోట్ల నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- జలపాతాల వద్దకు జనం నిషేధం
- అప్రమత్తతతో తప్పిన ప్రమాదాలు



# ఖానాపూర్ పోలీస్ స్టేషన్ ఆకస్మికతనికి రికార్డుల పరిశీలన

## వరద ప్రాంతాల పట్ల అప్రమత్తంగా ఉండాలి సిఐ కి సూచన ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల

**ఖానాపూర్ జులై 30 (ప్రజా జ్యోతి )** వరద ప్రాంతాలు సందర్శించిన సందర్భంగా ఎస్పీ జానకి షర్మిల ఖానాపూర్ పోలీస్ సర్కిల్ గురువారం ఆకస్మికంగా పరిశీలించి రికార్డులు తనిఖీ చేసి కేసుల పూర్వపరాలు పెండింగ్ కేసులు నేరస్తుల వివరాలను సుదీర్ఘంగా చర్చించి దరఖాస్తుదారులకు సత్వరంగా కేసు పరిష్కారమయ్యేందుకు పోలీస్టేషన్లో పై గౌరవం కలిగేల మెలగాలని అన్నారు ఈ సందర్భంగా సిఐ సత్యనారాయణ తో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ఖానాపూర్, పెంబి దస్తురాబాద్, కడం, పోలీస్ స్టేషన్ల కు సంబంధించిన వివిధప్రాంతాల్లో వరద ఉద్రతల వల్ల వాగులు వంకలు చెరువులు పొంగి ప్రవహించినట్లయితే, వాటి సమాచారాన్ని తెలుసుకొని శాంతి భద్రతల దృశ్య అక్కడికి సందర్శకులు ఎవరు చూడ్డానికి వెళ్లకుండా అప్రమత్తంగా ఆయా ఎస్ హెచ్ఓ ల ద్వారా సమాచారం తెలుసుకోవాలని ఎస్పీ జానకిశర్మల సిఐ కటకం సత్యనారాయణకు సూచించారు ఖానాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని



సోమార్పేట రంగపేట పరిసర ప్రాంతాల వాగులు పెంబి లోని గిరిజన ప్రాంతాలు అంకెన రాయదారి తాటి గూడా సిరిచల్మా కడెం స్టేషన్ పరిధిలోని గంగాపూర్ అల్లం పెళ్లి లాంటి ప్రాంతాల ప్రజలు సురక్షితంగా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఎస్పీతోపాటు డిఎస్పి శ్రీనివాస్ ఖానాపూర్ ఎస్సై రాహుల్ గైక్వాడ్ లు ఉన్నారు

# సర్ సర్వేకు సహకరించిన రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులకు ఘన సన్మానం

**సారంగాపూర్, జూలై 30 (ప్రజా జ్యోతి)** సారంగాపూర్ మండలంలో నిర్వహించిన సర్ సర్వే కార్యక్రమానికి మండలంలోని రేషన్ డీలర్లు అందించిన సహకారానికి గుర్తింపుగా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షులు నారాయణ రెడ్డి, (కార్యదర్శి ఆలూర్ గ్రామ సర్పంచ్ చెన్నయ్యలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ విజయ్ కాంతారావు, డిప్యూటీ తహసీల్దార్ రామచందర్ నాయక్, వ్యవసాయ అధికారి వికార్ అహ్మద్, ఆర్ఐ వెంకట నర్సయ్య, డీలర్ ఈశ్వర్ తదితరులు పాల్గొని అభి నందనలు తెలిపారు.సర్ సర్వే విజయవంతంగా పూర్తయ్యేందుకు రేషన్ డీలర్లు సమిష్టిగా కృషి చేయడం అభినందనీయమని అధికా




రులు పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం సంఘం ప్రతినిధులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు.

# భారీ వర్షంలోనూ కడెం ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే బొజ్జోపటేల్ అప్రమత్తత కోసం అధికారులకు ఆదేశాలు





**ఖానాపూర్ జూలై 30( ప్రజా జ్యోతి )** గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఖానాపూర్ నియోజకవర్గం లోని ఏకైక,కడెం ప్రాజెక్టులో నీటి నిల్వ పెరగడంతో వరద ప్రవాహం అధికమైంది. ఈ విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ గురువారం భారీ వర్షంలోనే ప్రాజెక్టు వద్దకు చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు విడుదల చేస్తున్న పరిస్థితిని అధికారులతో కలిసి సమీక్షించిన ఎమ్మెల్యే, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.భారీ వర్షాల వల్ల ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు.అన్ని శాఖల అధికారులు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని, ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కడెం మండల అధ్యక్షుడు బొడ్డు గంగన్న, నిర్మల్ డీఆర్డీఓ విజయలక్ష్మి, కడెం ప్రాజెక్టు ఈఈ ప్రవీణ్ కుమార్, మండల తహసీల్దార్ ఖాజా మొయినుద్దీన్, ఎంపీడీఓ అరుణ, పెద్దూర్--కడెం గ్రామ సర్పంచ్ దీకొండ విజయ్ కుమార్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్

**బాసర లో సర్ ప్రక్రియ 100% పూర్తి**

**నిర్మల్ జిల్లా ఇంచార్జి లు ఆరెపల్లి మోహన్, తాహెర్ బిన్ అహ్మద్**




**బాసర జూలై 30 (ప్రజా జ్యోతి)** బాసర లోని బాలాలయం లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆరెపల్లి మోహన్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు...ప్రక్రియ ను వేగవంతం చేసి సహకరించిన అధికారులకు, నాయకులను అభినందించిన నిర్మల్ జిల్లా ఇంచార్జి లు...పాల్గొన్న సర్పంచ్ వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దయాల లక్ష్మణ్ రావు, ఉప సర్పంచ్ సయ్యద్ అలీ, డీసీసీ ఉపాధ్యక్షుడు మమ్మాయి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు జిడ్డు మల్లయ్య యాదవ్... ఇతర నాయకులు.. తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**వరద పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు సమీక్షించాలి**

**జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జుపటేల్ వెల్లడి**



**ఖానాపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి)**ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలు రెండు రోజులు గా కురుస్తున్న భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు పాటించి సురక్షితంగా ఉండాలని అలాగే వరద ప్రాంతాల్ని ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులు సమీక్షించాలని జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులు ఎడమ బొజ్జు పటేల్ ప్రకటనలో వెల్లడించారు భారీ వర్షాల కారణంగా కడం ప్రాజెక్టుతో పాటు వాగులు, వంకలు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు ప్రమాదకరంగా మారాయని అందువల్ల ఖానాపూర్ నియోజకవర్గ ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండి, అత్యవసర పరిస్థితులు తప్ప ఇళ్ల నుండి బయటకు రావద్దని మనవి చేశారు ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, వాగులు దాటే ప్రయత్నం చేయవద్దన్నారు ఇటీవల వాగులో మృతి చెందిన గిరిజన మహిళ సంఘటన బాధాకరమన్నారు అలాగే నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటు , ఎలాంటి సమస్యలు వచ్చినా వెంటనే స్పందించి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ప్రకటన లో ఆదేశించారు ప్రజలకు ప్రాణాష్టకం కలగకుండా చూడాల్సిన ముఖ్య బాధ్యత తదితర ప్రజాప్రతినిధులు నాయకులపై ఉందని అన్నారు నియోజకవర్గంలోని ఖానాపూర్ కడెం దస్తురాబాద్ పెంబి జన్నారం ఉట్నూర్ ఇంద్రవెల్లి సిరికొండ మండలాలకు సంబంధించిన రెవెన్యూ పంచాయతీరాజ్ నీటిపారుదల ఆర్ అండ్ బి శాఖలతోపాటు ఆరోగ్య శాఖలు సైతం అప్రమత్తంగా ఉండి ప్రజలకు ప్రజలకు ఎలాంటి ముప్పు వాటిన వెంటనే స్పందించి సమస్యను తీర్చాలని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు ఖానాపూర్ శాసనసభ్యులువెడ్మ బొజ్జు పటేల్ అన్నారు

# శ్రీ గండీరామన్న దత్తసాయి ఆలయ చైర్మన్‌గా కొట్టె శేఖర్ ప్రమాణ స్వీకారం

**పాల్గొన్న సారంగాపూర్ మండల నాయకులు**

**సారంగాపూర్, జూలై 30 (ప్రజా జ్యోతి):** నిర్మల్ పట్టణంలోని శ్రీ గండీరామన్న దత్తసాయి ఆలయ నూతన చైర్మన్‌గా ఎన్నికైన కొట్టె శేఖర్ గురువారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖుల సమక్షంలో భక్తిశ్రద్ధలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కూచాడి శ్రీహరి రావు నూతన చైర్మన్ కొట్టె శేఖర్‌ను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీహరి రావు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఆలయ పరిపాలన పారదర్శకంగా కొనసాగుతూ ప్రతి భక్తునికి సేవాభావంతో విధులు నిర్వహించాలని ఆకాంక్షించారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో ఆలయం మరింత అభివృద్ధి చెందడంతో పాటు



ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించి భక్తుల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మార్కెట్ చైర్మన్ అబ్దుల్ ఆది, నిర్మల్ జిల్లా రైతు కిసాన్ సెల్ అధ్యక్షులు అట్లా పోతారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ కొత్తకాపు పోతారెడ్డి, బోరిగాం భూమారెడ్డి, రవీందర్ రెడ్డి, మురళీధర్, సాక్‌పెల్లి సురేందర్, సారంగాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ ఎస్సీ హాస్టల్ లను ఆకస్మికంగా తనిఖీ తహసిల్దార్

పవన్ చంద్ర ఎంపీడీవో దేవేందర్



**బాసర జూలై 30 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలో ని ఎస్సీ బీసీ హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన బాసర తహ సిల్దార్ పవన్ చంద్ర ఎంపీడీవో దేవేందర్ కలిసి తనిఖీ చేశారు విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎస్సీ బీసీ వార్డెన్లు కు చెప్పారు విద్యార్థులు కలిసి భోజనం చేసిన అధికా రులు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న అధికారులు...

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలి



**లక్ష్మణ చాంద, జూలై 30 (ప్రజా జ్యోతి** భారీ వర్షాలు కురుస్తు న్నందువలన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని లక్ష్మణ చాంద గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు అన్నారు. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, కరెంటు స్తంభాలు, వాగులు, చెరువులు, నీటి ప్రవాహాలు అధికంగా ఉన్న ప్రాంతాల వద్దకు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. రాబోయే రెండు మూడు రోజులు వర్షాలు ఉన్నందువలన పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజల ను కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు సమాచారం అందివ్వాలని తెలిపారు.

## ఆలయ కమిటీ చైర్మన్ కు ఘన సన్మానం



**లక్ష్మణ చాంద, జూలై 30 (ప్రజా జ్యోతి)** నిర్మల్ పట్టణంలో ని గండి రామన్న సాయిబాబా ఆలయానికి నూతన ఆలయ కమిటీ చైర్మన్ గా గురువారం రోజున ప్రమాణ స్వీకారం చేసిన కొట్టె శేఖర్ ను లక్ష్మణ చాంద మండల కాంగ్రెస్ నాయకులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండ్ర నరేష్ రెడ్డి, నిర్మల్ మార్కెట్ కమిటీ, ఉపాధ్యక్షులు ఈటల శ్రీనివాస్, ఆత్మ కమిటీ చైర్మన్ రామ్ రెడ్డి, నాయకులు ఓస రాజేశ్వర్, నారా గౌడ్, ప్రతాప్ రెడ్డి, తునికి నారాయణ, అస్గర్, గురాల లింగారెడ్డి, గంగాధర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# స్కావెంజర్స్ కార్మికులకు కనీస వేతనం పెంచాలి సీఐటీయూ

**ఆగస్టు 10న జైలు భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూలై 30 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఇందిరానగర్ సీఐటీయూ జిల్లా కార్యాలయంలో స్కావెంజర్స్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన.సురేష్ హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్కావెంజర్స్ కార్మికులు అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో పనిచేస్తున్నారని, వారికి ప్రభుత్వం తక్షణమే కనీస వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా, స్కావెంజర్స్ పనిచేస్తున్న పాఠశాలల్లో ప్రతిరోజూ హాజరు నమోదు చేసే విధానాన్ని అమలు చేయాలని, కార్మికుల జీతాలను నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో స్కావెంజర్స్ కార్మికుల సమస్యలపై విస్తృతంగా చర్చించి, వాటి




పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని నిర్ణయించారు. నూతన జిల్లా కమిటీని 15 మంది తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులుగా గంగాధర్ నిర్మల్ జిల్లా అధ్యక్షుడుగా నారాయణ జిల్లా కార్యదర్శి మల్లేష్ జిల్లా కోశాధికారి బి. పోశెట్టి, ఉపాధ్యక్షులు లలిత, సహాయ కార్యదర్శి లక్ష్మి, అలాగే జిల్లా కమిటీ సభ్యులుగా రాధా, దామియా, రేణుక, సురేష్, గంగవ్వ,సానియాబేగం, రాజవ్వ రాణి, రాజేశ్వర్,పోశెట్టి ఎన్నికయ్యారని ఆయన తెలిపారు.

# నిర్మల్ లో భారీ వర్షాలు ప్రజలకు ఏమ్మెల్యే అలర్ట్

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జూలై 30 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు భారీ వర్షాలు వరదల సమయంలో ప్రజలు నదులు వాగులు కాలువలు చెరువుల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు వర్షాల కారణంగా ప్రమాదకర పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున అప్రమత్తత తప్పనిసరి అని ఆయన తెలిపారు విద్యుత్ స్తంభాలు అలాగే తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండాలని ఇలాంటి పరిస్థితులు కనిపిస్తే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ఆయన తెలిపారు. తల్లిదండ్రులు చిన్నారులను ఒంటరిగా బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తున్న సమయంలో రైతులు పొలాల్లో పనులు చేయకుండా సురక్షిత




ప్రాంతాలలో ఉండాలని తెలిపారు ప్రజల సహాయార్థం అత్యవసర పరిస్థితులలో తక్షణ స్పందన కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హెల్ప్ లైన్ నెంబర్ 79896 72511 ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు అత్యవసర సమయంలో ప్రజలు ఈ హెల్ప్ లైన్ నెంబర్ను సంప్రదించి సహాయం పొందాలని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి కోరారు

# "ఆర్‌జీయూకేటీ బాసర్‌లో కొనసాగుతున్న పీయూసీ ఓరియంటేషన్ కార్యక్రమం





**బాసర జూలై 30 (ప్రజా జ్యోతి)** ఆర్‌జీయూకేటీ బాసరలో నిర్వహిస్తున్న పీయూసీ ఓరియంటేషన్ కార్యక్రమం--2026 నూతన విద్యార్థులకు ఎంతో ప్రేరణను ఇచ్చింది. ఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త ప్రొఫెసర్ ఎం. ఎల్. సాయికుమార్ ముఖ్య అతిథిగా హాజరై, నూతనంగా చేరిన విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ సాయికుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు జీవితంలో ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని, వాటి సాధన కోసం క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర కృషి, సమయపాలన, నైతిక విలువలతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఆర్‌జీయూకేటీలో లభించే నాణ్యమైన విద్య, ఆధునిక ప్రయోగశాలలు, సాంకేతిక వనరులు, పరిశోధనా అవకాశాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేవలం అకాడమిక్ మార్కులకే పరిమితం కాకుండా కమ్యూనికేషన్ నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలు, సృజనాత్మకత, సమస్య పరిష్కార సామర్థ్యం, సామాజిక బాధ్యతను పెంపొందించుకుంటూ ఉత్తమ పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో విద్యార్థులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. విద్యాభ్యాసం, వ్యక్తిత్వ వికాసం, కెరీర్ అవకాశాలు, విశ్వవిద్యాలయ జీవితానికి సంబంధించి తమకున్న పలు అనుమానాలను ప్రొఫెసర్ సాయికుమార్‌తో పంచుకుని నివృత్తి చేసుకున్నారు. ప్రొఫెసర్ అందించిన అమూల్యమైన సూచనలు, ఆయన అనుభవాలు నూతన విద్యార్థులలో నూతనోత్సాహాన్ని నింపాయి. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ వైస్-చాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ పాల్గొని ముఖ్య అతిథిని ఘనంగా సత్కరించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన ప్రేరణదాయకంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రతిభను ప్రపంచ స్థాయి నైపుణ్యాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతోనే ఆర్‌జీయూకేటీ బాసర కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తూ, అకాడమిక్స్‌తో పాటు సాంకేతిక ఆవిష్కరణల్లో చురుగ్గా పాల్గొనాలని పిలుపునిచ్చారు. క్యాంపస్ వనరులను సద్వినియోగం చేసుకుంటూ ఉన్నత శిఖరాలను అధిరోహించి విశ్వవిద్యాలయానికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి, వారి కలల సాకారానికి విశ్వవిద్యాలయ యాజమాన్యం ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ పీయూసీ ఓరియంటేషన్ కార్యక్రమం 2026 సమన్వయకర్త డా. గుజ్జరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ద్వారా నూతన విద్యార్థులకు విశ్వవిద్యాలయ విద్యా విధానం, క్యాంపస్ సౌకర్యాలు, విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలు, క్లబ్‌లు, సాంకేతిక, వ్యక్తిత్వ వికాస అవకాశాలపై పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది, పెద్ద సంఖ్యలో పీయూసీ విద్యార్థులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు...ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## వరద ప్రాంతాలకు వెళ్లొద్దు

## సీజనల్ వ్యాధుల నుంచి జాగ్రత్తపడండి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)**జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు,వా తావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా గురువారం ఒక ప్రకటనలో కోరారు. అత్యవసర పరిస్థితులు మినహా ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వాగులు, చెరువులు, కాలువలు ఉప్పొంగే అవకాశం ఉన్నం దున వరద నీటిని దాటేందుకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్ర యత్నించవద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని సూచించారు. రైతులు భారీ వర్షాల సమయంలో పొలాల్లో వ్యవసాయ పనులకు వెళ్లకుండా అప్రమత్తం గా ఉండాలని తెలిపారు. విద్యుత్ స్తంభాలు, తెగిపో యిన విద్యుత్ తీగలు, బలహీనమైన చెట్లు, శిథిలావస్థ లో ఉన్న భవనాలకు దూరంగా ఉండాలని సూచించారు. ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వెంటనే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. జిల్లా యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్ర మత్తంగా ఉందని, అన్ని శాఖల అధికారులు 24 గంటలూ అందుబాటులో ఉండి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని కలెక్టర్ తె లిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురికాకుండా అవసరమైతే స్థానిక అధికారులను, జిల్లా యంత్రాంగాన్ని సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల కారణం గా డెంగ్యూ, మలేరియా, టై ఫాయిడ్, వైరల్ జ్వరాలు వంటి సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు తప్పని సరిగా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ తెలిపారు. తాగునీటిని తప్పనిసరిగా కాచిచల్లార్చిన తర్వాత లేదా శుద్ధి చేసి మాత్రమే వినియోగించాలి. ఇళ్ల పరిసరాల్లో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. పూల కుండీలు, ఎయిర్ కూలర్లు, పాత టైర్లు, ఖాళీ డబ్బాలు వంటి నీరు నిల్వఉండే వస్తువుల ను తరచూ శుభ్రం చేసి, నీరు నిల్వ కాకుండా చూడాలి. ప్రతి శుక్రవారం నిర్వహించే "ఫ్రైడే--డ్రైడే" కార్యక్రమంలో భాగంగా ఇంటి పరిసరాల్లోని అన్ని నీటి నిల్వలను పూర్తిగా తొలగించి దోమ వ్యాప్తిని నివారించాలి. జ్వరం, తలనొప్పి, ఒళ్లు నొ ప్పులు, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కని పించిన వెంటనే ఆలస్యం చే యకుండా సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్యుల సలహా మేరకు చికి త్స పొందాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భారీ వర్షాల కారణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే సహాయక చర్యలు చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలంలో ప్రతి ఒక్కరూ అప్ర మత్తంగా ఉండి అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ జిల్లా యంత్రాం గానికి సహకరించాలని కలె క్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టుకు పోటెత్తిన వరద నీరు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** గత మూడు రోజులుగా ఎడ తెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న భారీ నుండి అతిభారీ వర్షాలతో నిర్మల్ జిల్లాలోని (కడం) నారాయణరెడ్డి ప్రాజెక్టుకు భారీగా వరద పోటె త్తుతోంది. ప్రస్తుతం ప్రాజెక్టు లోకి 11,890 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోంది. దీంతో ప్రాజెక్టు నీటిమ ట్టం 684. 100 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థా యి నీటిమట్టం 700 అడు గులు ప్రస్తుత నీటి నిల్వ 0.889 టీఎంసీలు. వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ప్రాజెక్టు దిగువన గల గోదా వరి నది పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు, రైతులు మత్స్యకారులు, గొర్రెల కాపరులు, పల్లెకారులు నది ఒడ్డుకు, నది ప్రవాహక ప్రాంతాలకు వెళ్లవద్దని ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అధి కారులు పరిస్థితిని ఎప్పటిక ప్పుడు పర్యవేక్షిస్తున్నారని, అవసరమైతే గేట్లు ఎత్తి నీ టిని దిగువకు విడుదల చే స్తామని తెలిపారు.

## రెండు రోజుల నుండి భారీ వర్షాల నేపథ్యంలో

**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**





**బాసర జూలై 30 (ప్రజా జ్యోతి)** బాసర మండల పరిధిలో భారీ వర్షాలు కురు స్తున్నందువలన ప్రజ లు జాగ్రత్తగా ఉండా లని బాసర గ్రామ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ అన్నారు. బాస ర తహసిల్దార్ పవన్ చంద్ర ముఖ్యంగా లోతట్టు ప్రాంతాలు, కరెంటు స్తంభాలు, వాగులు, చెరువులు, నీటి ప్రవాహాలు అధికంగా ఉన్న ప్రాంతాల వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను బయటకు పంపకుండా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. రాబోయే రెండు మూడు రోజులు వర్షాలు ఉన్నందు వలన పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చేవరకు అప్రమత్తంగా ఉండాలని గ్రామ ప్రజలను కోరారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీసులకు రెవిన్యూ అధికారులకు సమాచారం అందివ్వాలని బాసర సర్పంచ్ వెంకటేష్ గౌడ్ బాసర తాసిల్దార్ పవన్ చంద్ర తెలిపారు.

# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

- ఉప్పొంగి వంతెనల పై నుండి పారిన వాగులు, వంకలు
- వరదలకు నిండిన చెరువులు
- అనేక చోట్ల స్తంభించిన జన జీవనం, రాకపోకలు
- వందలాది ఎకరాల్లో కొట్టు కుపోయిన పంటలు
- పలు చోట్ల నిలిచిపోయిన విద్యుత్ సరఫరా
- జలపాతాల వద్దకు జనం నిషేధం
- అప్రమత్తతతో తప్పిన ప్రమాదాలు





**ఆదిలాబాద్ బ్యూరో జూలై 30,(ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా ఒక్క సారిగా ఉలిక్కి పడింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా జిల్లాలో కురుస్తున్న వర్షం మధ్య మధ్యలో తేలికగా కురుస్తూనే ఒక్కో సారిగా దంచి కొడుతోంది. భంగాళఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వెల్ల గత మంగళవారం నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో విస్తారంగా వర్షం కురుస్తుంది. వాగులు, వంకలు ఉప్పొంగి ప్రవహించడం వల్ల ఎటు చూసినా జనం స్తంభించిపోతుంది. గత రెండు రోజులు తేలికపాటిగా కురిసి బుధవారం రాత్రి నుంచి గురువారం ఉదయం వరకు దంచి కొట్టింది. దీంతో పలు చోట్ల కల్వర్టులు, వంతెనలు, రోడ్లు పై నుంచి వరద నీరు ఉప్పొంగి పొర్లి పారింది. జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అనేక గ్రామాల్లో వి ద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగలు విరిగి పడినట్లు సమాచారం. వందలాది ఎక రాల్లో పంటలు కొట్టుకుపోయి,అనేక చోట్ల పంటలు నీట మునిగినట్లు తెలుస్తోంది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా జలమయమయ్యాయి. జన జీవనం పూర్తిగా స్తంభించింది. అనేక గ్రామీణ ప్రాంతాలలో వరదలు బీభత్సం సృష్టించాయి. వాగులు, వంకలు ఉప్పొంగి పొర్లి పారాయి. తలమడుగు మండలం కోడద్, హస్నాపూర్ గ్రామాల మధ్య ఉన్న ప్రధాన రహ దారిపై నుండి వాగు ఉప్పొంగి పారడంతో రాకపోకలు కొద్ది సేపు నిలిచిపోయాయి. దీంతో పాటుగా ఇచ్చోడ, సిరికొండ, బజార్ హత్నూర్, బోథ్, నేరడిగొండ, గుడిహ త్నూర్, ఇంద్రవెల్లి,నార్నూర్, తాంసి జైనూర్, ఉట్నూర్, జైనథ్, తలమడుగు, మండలాల్లో, నిర్మల్ ఆసిఫాబాద్ మంచిర్యాల జిల్లాలో కూడా వాగులు ఉప్పొంగి పారడంతో ఆగ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కల్వ ర్టుల పైనుంచి వరద నీరు ఉప్పొంగి పారింది. ఈ ప్రాంత గల కు కూడా రాకపోకలు కొద్దిసేపు నిలిచిపోయాయి. వర్షాలు పడుతున్న దృష్ట్యా సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నతాధి కారులు స్థానిక ప్రజలను, అధికారులను అప్రమత్తం చేశారు. పలు గ్రామాల్లో తెల్లవారుజాము నుంచే ఇళ్ల ల్లోకి నీరు చేరడం వల్ల సరు కులన్నీ నీటికి తడిసి ముద్ద య్యాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండలంలోని దుబార్ పేట్లో ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ఈ సారి పెను ముప్పు తప్పింది.సిరికొండ మండల కేంద్రం సమీపంలో ఉన్న కొండాపూర్ వాగు పై వంతెన ఈ సంవత్సరం పూర్తి చేయడం వల్ల అక్కడ పెను ప్రమాదం తప్పింది. అయినా కొత్తగా నిర్మించిన వంతెన పై నుంచి కూడా వరద నీరు ఉప్పొంగి పారడం వల్ల అటు వైపురాక పోకలు నిలిపివేశారు.గురువారం తెల్ల వారు జాము నుంచి కురిసిన వర్షం వల్ల కొండా పూర్ బ్రిడ్జి పై నుంచి వరద నీరు పారింది. ఇదిలా ఉండగా సిరికొండ మండలం లోని కుంటగూడా, తుమ్మల్ పాడు, ధర్మసాగర్, నారా యణపూర్, తదితర గ్రామాల సమీపంలో ఈ సారి కొత్త కల్వర్టులు నిర్మించడం తో పెను ప్రమాదం తప్పింది. ఇచ్చోడ, సిరికొండ, బజార్ హత్నూర్, బోథ్, ఇంద్రవెల్లి, నేరడిగొండ గుడిహత్నూర్, జైనథ్, బేల,తాంసి, తలమ డుగు, నార్నూర్, బీంపూర్, గాది గూడ, ఉట్నూర్, తదితర మండలాల్లో సైతం వాగులు ఉప్పొంగి పొర్లాయి. దీంతో జలపాతాల వద్దకు సందర్శకులను నిషేధం విధించారు.

## ఉప్పొంగిన రాంపూర్ వాగు

**పరిశీలించిన ప్రత్యేక అధికారి**

**అప్రమత్తంగా ఉండాలని సూచన**



**సిరికొండ, జూలై 30, (ప్రజా జ్యోతి)** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురు స్తున్న భారీ వర్షాలకు మండలంలోని రాంపూర్ వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. సిరికొండ-రాంపూర్ బ్రిడ్జి వద్ద వరద వంతెన పై నుండి పారుతుంది. ఈ వంతెన పై నుంచి రాకపోకలు నిషేధం విధించారు.మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నందున గురువారం సిరికొండ మండల ప్రత్యేక అధికారి (డి ఎల్ పి ఓ) ఫణిందర్ లోతట్టు ప్రాంతాలలో, వంతెనల వద్ద పరిశీలించి, వర్షం కారణంగా ప్రజలు, అధికారు లు అప్రమత్తంగా ఉండాలని, తగు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశించారు. ఆయన వెంట సిరికొండ ఎంపీడీఓ సంతోష్ సిరి కొండ సర్పంచ్ బొడ్డు దత్తాత్రి, ఉప సర్పంచ్ తోకల రాజు, సిరి కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంచం లక్ష్మన్, కొండా పూర్ సర్పంచ్ పట్టేపు లక్ష్మన్, ఉప సర్పంచ్ బాదు పటేల్, పంచా యతీ సెక్రటరీ సూర్య ప్ర కాష్, కారోబార్ ప్రవీణ్, పంచాయతీ సిబ్బంది,స్థానిక పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసా పత్రాలు

**మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా సత్కారం**




**జన్నారం,జూలై29(ప్రజాజ్యోతి)** అంతర్జాతీయ పులుల దినోత్సవ సందర్భంగాకవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోని జన్నారం డివిజన్లో వన్యప్రాణుల సంరక్షణ, అటవీ అభివృద్ధిలో విశిష్ట సేవలు అందించిన అటవీశాఖ అధికారులు, సిబ్బంది ఉత్తమ ప్రశంసా పత్రాలు అందుకున్నారు. హైదరాబాదులోని దూలపల్లి తెలంగాణ ఫారెస్ట్ అకాడమీలో జరిగిన కార్యక్రమంలో జన్నారం డివిజన్ ఇంధనపెల్లి రేంజ్ అధికారి గోదారి లక్ష్మీనారాయణ,కవ్వాల్ పులుల సంరక్షణ కేంద్రం ఫీల్డ్ బయాలజిస్ట్ జోగు ఎల్లం, తాళ్ల పేట వాచర్ లక్ష్మణ్, మల్యాల గ్రామ హెడ్ దోసండ్ల వెంకటేష్,లు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా పత్రము, నగదు బహుమతి అందుకున్నారు. ఉత్తమ ప్రశంసా పత్రం అందుకున్న ఇందనపల్లి రేంజ్ అధికారి లక్ష్మీనారాయణ తో పాటు మిగతా వారిని మంచిర్యాల డిఎఫ్ఓ రాహుల్ కిషన్ జాదవ్, జన్నారం ఎఫ్డిఓ రామ్మోహన్ జన్నారం రేంజ్ అధికారి బాబా ఖాదర్ వలీ తాళ్లపేట్ రేంజ్ అధికారి వికాస్ పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిసిసిఎఫ్ వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ ప్రాజెక్టుకు మరింత పెరిగిన వరద ప్రవాహం..10 వేల క్యూసెక్కులకు చేరిన ఇన్‌ఫ్లో



**సారంగాపూర్, జూలై 30 (ప్రజా జ్యోతి):**ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల ప్రభావంతో స్వర్ణ ప్రాజెక్టుకు వరద నీటి ప్రవాహం మరింత పెరిగింది. గురువారం సాయంత్రం 6:00 గంటల నాటికి ప్రాజెక్టులోకి 10,000 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 1178.3 అడుగులు (పూర్తి స్థాయి 1183 అడుగులు)కు చేరుకోగా, నీటి నిల్వ 0.634 టీఎంసీలుగా నమోదైంది. ప్రాజెక్టు మొత్తం సామర్థ్యం 1.037 టీఎంసీలు.ప్రస్తుతం ఎడమ కాలువ, కుడి కాలువ, జౌళినాలా ద్వారా ఎలాంటి నీటి విడుదల లేదు. అలాగే ప్రాజెక్టు నుంచి అవుట్‌ఫ్లో సున్నా క్యూసె క్కులుగా ఉండగా, 6 గేట్లలో ఏ ఒక్క గేటును కూడా ఎత్తలేదు. ప్రాజె క్టు గరిష్ఠ వరద ప్రవాహ సామర్థ్యం 80,000 క్యూసెక్కులు కాగా, ఆయకట్టు విస్తీర్ణం 8,945 ఎకరాలుగా ఉంది. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహాన్ని ప్రాజెక్టు అధికారులు, స్వర్ణ గ్రామ సర్పంచ్ మల్లేష్, పంచాయతీ కార్యదర్శితో కలిసి సందర్శించారు. నిరంతరం పర్యవేక్షిస్తూ పరిస్థితిని ఎప్పటి కప్పుడు సమీక్షిస్తున్నారు.

## డీజీపీ కార్యాలయం నుంచి గోదావరి పుష్కరాలు


--2027 భద్రతా ఏర్పాట్లపై రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 30 ,( ప్రజాజ్యోతి ).గోదావరి పుష్క రాలు--2027 సందర్భంగా భక్తులకు సురక్షితమైన, సౌకర్య వంతమైన వాతావరణం కల్పించేందుకు చేపట్టాల్సిన భద్రతా ఏర్పాట్లపై డీజీపీ కార్యాలయం నుంచి ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్) శ మహేష్ మురళీధర్ భగవత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల పాల్గొన్నారు.సమీక్ష సందర్భంగా సీసీటీవీ నిఘా, డ్రోన్ సర్వైలెన్స్, ట్రాఫిక్ నిర్వహణ, అత్యవసర స్పందన బృందాలు, పార్కింగ్, బ్యారికేడింగ్ తదితర భద్రతా ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేసి పుష్కరాల నిర్వహణను సమర్థవంతంగా చేపట్టాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో , ఏ ఓ ఎండి యూనస్ అలీ నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ సోన్ సీఐ గోవర్ధన్ రెడ్డి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నిరంతర వర్షాల నేపథ్యంలో గ్రామ ప్రజలకు ముఖ్య సూచనలు

అప్రమత్తంగా ఉండాలని గ్రామ సర్పంచ్ దర్పడి కపిల్ విజ్ఞప్తి



లోకేశ్వరం/సారంగాపూర్, జూలై 30 (ప్రజా జ్యోతి):నిరంతరంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ దర్పడి కపిల్ సూచించారు. వర్షాల సమ యంలో వ్యక్తిగత భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, తెగిపోయిన విద్యుత్ తీగల వద్దకు వెళ్లకుండా దూరంగా ఉండాలని, ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, చెరువులను దాటే ప్రయత్నం చేయవద్దని సూచించారు. గర్భిణీలు, వృద్ధులు, చిన్నా రులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిపై కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఇళ్లు బలహీనంగా ఉన్న వారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని, అత్యవసర పరిస్థితు ల్లో వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని సూచించారు. వదంతులను నమ్మకుండా అధికారిక సమాచా రాన్ని మాత్రమే విశ్వసించాలని కోరారు."అప్రమత్తంగా ఉండండి సురక్షితంగా ఉండండి. మీ భద్రతే మా ప్రాధాన్యత" అని సర్పంచ్ దర్పడి కపిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## వరద ఉధృతిని పరిశీలించిన తహసీల్దార్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



సోనాల, జులై 30( ప్రజాజ్యోతి ):గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా సోనాల మండల పరిధిలోని వాగులు, వంకలు పొంగిపొర్లుతుండటంతో తహసీల్దార్ మల్లేష్ గురువారం క్షేత్రస్థాయిలో పర్యటించి వరద ప్రవాహాన్ని పరిశీలించారు. మండలంలోని కోట( కె ) వాగు వద్దకు చేరుకున్న ఆయన, నీటిమట్టం పెరిగిన తీరును మరియు పక్కనే ఉన్న పంట పొలాల పరిస్థితిని నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ వర్షాల తీవ్రత దృష్ట్యా ప్రజలు ఎవరూ అనవసరంగా బయటకు రాకూడదు అని, ముఖ్యంగా పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, కల్వర్టులు దాటే ప్రయత్నం చేయకూడదని, లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు. వీరి వెంట డి టి ప్రేమ్ నివాస్ ఉన్నారు.

## ఆదిలాబాద్ -నిర్మల్- ఆర్మూర్ మధ్య కొత్త రైల్వే ప్రాజెక్టుకు మంజూరు ఇవ్వండి

బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవతో భేటీ



నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 30 ,( ప్రజాజ్యోతి ).ఆదిలాబాద్ నిర్మల్ ఆర్మూర్ మధ్య కొత్త రైల్వే లైన్ కు అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరుతూ గురువారం బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు డీకే అరుణ, ఈటెల రాజేందర్, మాధవనేని రఘునందన్ గ, గోడెం నగేష్ , ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ , పైడి రాకేష్ రెడ్డి , ధన్పాల్ సూర్యనారాయణ వీరి తో పాటు నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాథోడ్ తో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవతో ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ప్రత్యేక భేటీ అయ్యారు. ఈ అంశంపై వీరి మధ్య సుదీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం. ఈ రైల్వే లైన్ ప్రాధాన్యతను తెలంగాణ ఎంపీలు ఎమ్మెల్యేలు కలిసి వివరించినట్లు తెలిసింది. ఈ రైల్వే లైన్ అనుసంధానాన్ని మెరుగుపరచడం ద్వారా ఉత్తర తెలంగాణలోని వ్యాపారులకు, విద్యార్థులకు, రైతులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు.ఈ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేసి, పనులు ప్రారంభించాలని విన్నవించడం జరిగింది.ఈ విషయమై కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తపరిచినట్లు సమాచారం.

## ఘనంగా మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



సారంగాపూర్, జూలై 30 (ప్రజా జ్యోతి):సారంగాపూర్ మండల మాజీ ఎంపీపీ అట్ల మహిపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను యువజ న కాంగ్రెస్ నాయకులు,మిత్రులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి మహిపాల్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని, ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు,మిత్రులు పాల్గొని మహిపాల్ రెడ్డికి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మత్తడి వాగు ప్రాజెక్టు ను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ



ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి) జిల్లాలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేప ధ్యంలో తాంసి మండలం భీ మన్న వాగు కల్వర్టు ప్రాంతా న్ని, మత్తడి వాగు ప్రాజెక్ట్ ను గురువారం ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజర్షిషా పర్యటించి అధికారులు, ప్రజలు అప్ర మత్తంగా ఉండాలని సూ చించారు.ఈ పర్యటనలో తాంసి, తలమడుగు తహసీ ల్దార్లు గణేష్, రాజ్ మోహన్, నీటి పారుదల శాఖ అధికా రులు ఈఈ నరేష్, డిఈఈ శ్రీనివాస్ రావు, ఏఈఈ హ రీష్, ఇతర అధికారులు, సి బ్బంది, తదితరులు పాల్గొ న్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో కలె క్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు అత్యవసర సహాయం అందించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. వ ర్షాలు, వరదలకు సంబంధించిన అత్యవసర పరిస్థి తులు లేదా సహాయం అవ సరమైన సందర్భాల్లో ప్రజలు టోల్-ఫ్రీ నంబర్ 1800 4251939ను సంప్రదించాలని సూచించారు. కంట్రోల్ రూమ్ లో సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండి ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖలతో సమన్వ యం చేసి తక్షణ చర్యలు చేపడతారని తెలిపారు. ప్రజలు అనవసర ప్రయాణాలు చేయకుం డా, వాగులు, లోతట్టు ప్రాంతాలు, వరద ప్రవాహాల వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం జారీ చేసే సూచనలు తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ కోరారు.

# భారీ వర్షాలపై అప్రమత్తమైన పోలీసులు వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన



మంచిర్యాల రాళ్లవాగును సందర్శించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ



**మంచిర్యాల, 29, జులై (ప్రజాజ్యోతి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ అప్రమత్తమైంది. మంచిర్యాల జోన్ పరిధిలోని పాత మంచిర్యాల ప్రాంతంలోని రాళ్లవాగును పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, భారీ వర్షాలకు రాళ్లవాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పాత మంచిర్యాల ప్రాంతానికి రాకపోకలు నిలిచిపోయాయని తెలిపారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకర ప్రాంతాలను పూర్తిగా మూసివేసి, అవసరమైన చోట్ల ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని, మరికొన్ని ప్రాంతాల్లో రాకపోకలను పూర్తిగా నిలిపివేశామని చెప్పారు. పోలీసులు సూచించిన ట్రాఫిక్ మళ్లింపులను ప్రజలు తప్పనిసరిగా పాటిం చాలని, వర్షాకాలంలో భద్రతకే అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వాతావరణ శాఖ మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించిన నేపథ్యంలో ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు . ముఖ్యంగా కోటపల్లి, నీల్వాయి ప్రాంతాల వైపు ప్రాణహిత నదిలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున, అవసరమైతే ఎస్‌డీఆర్‌ఎఫ్ (స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలను మోహరించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పోలీస్ కమిషనరేట్ పరిధిలో శిక్షణ పొందిన సుమారు 30 మంది సిబ్బంది అత్యవసర సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు .గత ఏడాది వరదల సమయంలో నీటిలో చిక్కుకున్న గ్రామాల ప్రజలను బోట్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించి విజయవంతంగా సహాయక చర్యలు చేపట్టిన విషయాన్ని కమిషనర్ గుర్తు చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే స్పందించేందుకు పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యటిస్తూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ పరిశీలనలో మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్, మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్, మంచిర్యాల టౌన్ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జున్ గుట్టలో వరద పరిస్థితులపై కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలన





**మంచిర్యాల, 29, జులై (ప్రజాజ్యోతి):** జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో కోటపల్లి మండలంలోని అర్జున్ గుట్ట, ప్రాణహిత నది పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, ఐఏఎస్ బుధవారం సందర్శించి వరద పరిస్థితులను పరిశీలించారు. వరద ప్రభావంతో ప్రమాదం సంభవించే అవకాశం ఉన్న ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజల భద్రతకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం అర్జున్ గుట్ట సమీపంలోని ప్రభుత్వ పాఠశాల భవనం, పాత ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, పాఠశాల భవనం శిథిలావస్థలో ఉండటాన్ని గమనించి విద్యార్థులు, గ్రామస్థుల భద్రత దృష్ట్యా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణహిత నది, లోతట్టు ప్రాంతాలు, వరద నీటిలోకి వెళ్లవద్దని కలెక్టర్ సూచించారు. వరదల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో కోటపల్లి అర్జున్ గుట్ట ఎమ్మార్వో, ఎంపీడీవో, చెన్నూరు సీఐ, కోటపల్లి ఎస్ఐ, పోలీసు బృందం, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందం, రాపన్‌పల్లి గ్రామ సర్పంచ్ అట్టెల ప్రభాకర్, గ్రామపంచాయతీ కార్యదర్శి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బోయిని నగేష్ దొర, గ్రామస్తులు కూడా ఈ పరిశీలనలో పాల్గొన్నారు

## గోదావరి నదిని పరిశీలించిన అధికారులు

వరద పరిస్థితిపై ఆరా..

పరివాహక ప్రాంత ప్రజలకు అప్రమత్తత సూచన



**బాసర, జూలై 30 (ప్రజా జ్యోతి)** బాసర వద్ద గోదావరి నది ప్రవాహాన్ని గురువారం మండల తహసీల్దార్ పవన్ చంద్ర, ఎంపీడీవో దేవేందర్ రెడ్డి పరిశీలించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోదావరి వరద ప్రభావాన్ని అధికారులు పరిశీలించారు.వర్షాల కారణంగా నదిలో నీటి ప్రవాహం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. గోదావరి నదిలో ఈత కొట్టడం, చేపల వేటకు వెళ్లడం నిషేధమని తెలిపారు.గోదావరి పరివాహక ప్రాంతాల్లోని రైతులు, మత్స్యకారులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో అధికారులకు సమాచారం అందించాలని కోరారు.ఈ పరిశీలనలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అభిమన్యు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## విశారదన్ మహారాజ్ అక్రమ అరెస్ట్ తీవ్రంగా ఖండిస్తున్నాం

కొండమడుగు గణేష్ మహారాజ్.



**సోనాల, జూలై 30 ( ప్రజాజ్యోతి ):**ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, ప్రజా ఉద్యమ నేత డాక్టర్ విశారదన్ మహారాజ్ అక్రమ అరెస్ట్‌ను సోనాల ధర్మ సమాజ్ పార్టీ బహుజన, ప్రజాస్వామ్య సంఘాలు తీవ్రంగా ఖండించాయి.ప్రజా సమస్యలపై, బహుజనుల హక్కుల సాధనకై శాంతియుతంగా పోరాడుతున్న ఆయనను అరెస్ట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని నాయకులు మండిపడ్డారు.ఈ సందర్భంగా ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడు గణేష్ మహారాజ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగడుతూ, ప్రజల వైపు నిలబడి ప్రశ్నిస్తున్న గొంతుకలను నొక్కేందుకే ప్రభుత్వం ఇలాంటి అక్రమ అరెస్టులకు పాల్పడుతోందని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే విశారదన్ మహారాజ్ పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేసి, ఆయనను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, అరెస్టులతో ఉద్యమాలను అణచివేయలేరని హెచ్చరించారు. ఆయనను విడుదల చేయని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని స్పష్టం చేశారు.

# రాబోయే 12 గంటలు జిల్లాలో రెడ్ అలర్ట్



ప్రజలు అవసరమైతే తప్ప బయటకు రావద్దు

జిల్లా కలెక్టర్ రాజర్షిషా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేప థ్యంలో ప్రజలు, అధికారు లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురు వారం తాంసి మండలం భీమన్న వాగు కల్వర్టు ప్రాంతాన్ని, మత్తడి వాగు ప్రాజెక్ట్ ను ఎస్పీ అఖి ల్ మహాజన్ తో కలిసి ఆయన పర్యటిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వర్షాల వేళ ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. జిల్లాలో గత 24 గంటల్లో సగటున 60 మి.మీ వర్షపాతం నమోదైం దని, ముఖ్యంగా ఇచ్చోడ, బజార్‌హత్నూర్ పరిధిలో 10 నుంచి 11 సెంటీమీటర్ల మేర భారీ వర్షం కురిసిందని తెలిపారు. మత్తడి వాగు ప్రా జెక్టు వద్ద నీటిమట్టం వేగంగా పెరుగుతుండటంతో గే ట్లు ఎత్తి నీటిని విడుదల చేసే అవకాశం ఉందని, ఈ నే పథ్యంలో దిగువ ప్రాంత ప్రజలను ముందస్తుగానే హె చ్చరించినట్లు పేర్కొన్నారు. వాగులు, చెక్ డ్యామ్‌ల వద్ద పొంగిపొర్లుతున్న లోలైన్ కా జ్‌వేల వద్ద ప్రమాదాలు జర గకుండా గ్రామ పంచాయతీ అధికారులు, పోలీసు ల భాగస్వామ్యంతో బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోకలను పూర్తిగా నిలిపివేసినట్లు చెప్పారు. వర్షాల వేళ ఉధృ తంగా ప్రవహిస్తున్న వాగు లు, ప్రాజెక్టుల వద్దకు చేపల వేటకు వెళ్లడం గానీ, యువత ప్రమాదకర రీతిలో 'రీల్స్' చేయడం గానీ చేయకూడదని, అలాంటి చర్యలపై కఠిన ఆంక్షలు అమలులో ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ విషయమై గ్రామ పంచాయతీల్లో చాటింపు ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తు న్నామన్నారు.పాతపడిపోయిన, మట్టిగోడలు కలిగిన ప్రమాదకర ఇళ్లలో నివసిస్తున్న వారిని గుర్తించి, వారిని బంధువుల ఇళ్లకు లేదా పంచాయతీల్లో ఏర్పాటు చేసే తాత్కాలిక పునరావాస కేం ద్రాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 12 గంటల పాటు జిల్లా రెడ్ జోన్ పరిధిలోనే ఉన్నందున ప్రజలు అత్యవ సరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రాకూడదని విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవ సర పరిస్థితి ఏర్పడితే టోల్ ఫ్రీ నంబర్ 1800 425 1939 లేదా 100 నంబర్‌కు సంప్రదించాలని, జిల్లా యంత్రాంగం నిరంతరం సహాయక చర్యలకు అందుబాటులో ఉంటుందని వెల్లడించారు. ఈ పర్యటనలో తాంసి, తలమడుగు తహసీల్దార్లు గణేష్, రాజ్ మోహన్, నీటి పారుదల శాఖ అధికారులు ఈఈ నరేష్, డిఈఈ శ్రీనివాస్ రావు, ఏఈఈ హరీష్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు నేడు (శుక్రవారం) స్థానిక సెలవు



అత్యవసరం అయితే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దు

జిల్లా కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30,( ప్రజా జ్యోతి)** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ జారీ చేసి న హెచ్చరికలు, పలు ప్రాంతాల్లో నెలకొన్న ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉం చుకుని విద్యార్థుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, గురుకులాలు, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు జూలై 31 (శుక్రవారం) స్థానిక సెలవు ప్రకటించిన ట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.ఈ సెలవుకు బదులుగా ఆగస్టు 8 (రెండో శనివారం) జిల్లాలోని అన్ని విద్యాసంస్థలు సాధారణంగా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, వి ద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలని కోరారు. జిల్లాలో ప్రస్తుతం భారీ వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రజలందరూ అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి చే శారు. అత్యవసర పరిస్థితులు మినహా ఎవరూ ఇళ్ల నుంచి బయటకు రావద్దని సూచించారు. వాగులు, చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జి లు, లోతట్టు ప్రాంతాల వద్దకు వెళ్లకుండా ఉండాలని, ఉప్పొంగి ప్రవహిస్తున్న వరద నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నిం చవద్దని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, అధికారులు సూచించిన వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలి వెళ్లాలని సూచించారు. తల్లి దండ్రులు తమ పిల్లలను వరద ప్రభావిత ప్రాంతాలు, నీటి ప్రవాహాల వద్దకు వెళ్ల కుండా జాగ్రత్త పడాలని కో రారు.వర్షాలు, వరదల కార ణంగా ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడినా లేదా సహాయం అవసరమైనా ప్ర జలు కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన 24 గంటల ప్రత్యేక కంట్రోల్ రూమ్ టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 1939కు వెంటనే సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలందరూ జిల్లా యంత్రాంగం, పోలీసు శాఖ, విపత్తు నిర్వహణ బృందాలు, సంబంధిత అధికారుల సూచ నలను పాటిస్తూ పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## ఎయిర్‌పోర్ట్ భూసేకరణ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** జిల్లాలో ప్రతిష్టాత్మకంగా చే పడుతున్న ఎయిర్‌పోర్ట్, ఇం డస్ట్రియల్ పార్క్ భూ సేకరణ ప్రక్రియను ఎటువంటి చ ట్టపరమైన చిక్కులు లేకుం డా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాజ ర్షిషా అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రీహ్యాబిలిటేషన్ అండ్ రిసెటి ల్‌మెంట్ కమిషనరేట్ ఆధ్వ ర్యంలో భూసేకరణ విభాగ ప్రత్యేక అధికారి మనోహర్ తో కలిసి ఆయన ప్రత్యేక అవగాహన సదస్సును నిర్వ హించి దిశ నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మా ట్లాడుతూ, ఎయిర్ పోర్ట్ ప్రా జెక్టు అత్యంత ప్రాధాన్యత కలిగినదని, 2026 డిసెంబ ర్ 31 నాటికి సంబంధిత ఏ జెన్సీలకు భూమిని అప్పగిం చేలా రెవెన్యూ అధికారులు కార్యాచరణను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. పరిమితులతో కూడిన గడువు ఉన్నందున పనులను నిర్ణీత సమయంలో ముగించేం దుకు అవసరమైన అధికారుల బృందాల సంఖ్యను పెంచనున్నట్లు వెల్లడించారు. భూసేకరణ ప్రక్రియలో ఏ ఒక్క దశలోనూ న్యాయ పరమైన లోపా లు తలెత్త కుండా ప్రతి నియమాన్ని కచ్చితంగా పాటించాలని సూ చించారు. రికార్డులు పక్కాగా ఉండాలని, క్షేత్రస్థాయి పరిశీలనలో ఏవైనా సందే హాలుంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని అధికా రులకు స్పష్టం చేశారు. వ్యవసాయే తర భూములు, నిర్మాణాల లెక్కింపు, రికార్డుల వ్యత్యా సాలపై సమగ్ర సర్వే నిర్వ హించి ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. మరో వైపు జిల్లా వ్యాప్తంగా వర్షసూచన ఉన్న నేపథ్యంలో ఎంఆర్‌వోలు, క్షేత్రస్థాయి సిబ్బంది తమ ప్రధాన కేం ద్రాల్లోనే అందుబాటులో ఉం టూ సహాయక చర్యలకు సి ద్ధంగా ఉండాలని ఆయన ఆదేశించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ భూసేకరణ విభాగ ప్రత్యేక అధికారి మ నోహర్ అధికారులకు భూసే కరణకు సంబంధించిన అం శాలపై పవర్ పాయింట్ ప్రె జెంటేషన్ ద్వారా అవగాహ న కల్పించారు.ఈ సమా వేశంలో స్థానిక సంస్థల అద నపు కలెక్టర్ రాజేశ్వర్, ఆర్డీ ఓ జగదీశ్వర్ రావు, ఏవో వర్ణ, సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పొంగుతున్న సదర్ మాట్ సందర్శించిన ఎంపీడీవో రాధ



**ఖానాపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి)** భారీ వర్షాలకు ఉప్పొంగుతున్న ఆయకట్టలతో పాటు ఖానాపూర్ మండలంలో గల సదర్ మాట్ కెనాల్‌ను ఎంపీడీవో రాథోడ్ రాదా సందర్శిం చారు గురువారం మేడమ్ పల్లి గ్రామపంచాయతీ కి సంబంధిం చిన సదర్ మాట్ కెనాల్ నువ్వు పరిశీలించి ఈ ప్రాంతాల్లో ప్రజలు సంచరించకుండా చర్యలు తీసుకోవాలని మేడం పెల్లి సర్పంచ్ రాజు నాయక్ సుర్జాపూర్ సర్పంచ్ వెంకటరాములును రాధా కోరారు

# పూర్తి పారదర్శకంగా లబ్ధి దారుల ఎంపిక





జిల్లా కలెక్టర్ రాజర్షిషా

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ సంక్షేమ, పథకా లను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. గురువారం స్థానిక జడ్పీ సమా వేశ మందిరంలో మత్స్య శాఖ ఆధ్వర్యంలో ధర్తీ ఆబా జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాల కింద ద్విచక్ర, త్రిచక్ర వాహనాలమం జూరు కోసం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ కలెక్టర్ సమక్షంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అత్యంత పారదర్శకంగా, లాటరీ పద్ధతి ద్వారా చేప ట్టడం జరిగిందన్నారు. అన్ని దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హులైన గిరిజన మత్స్యకారులకు పూర్తి న్యాయం జరిగేలా చర్యలు తీసు కోవడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లాకు మరిన్ని యూనిట్లు మంజూరు అయ్యేలా ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపించనున్నామన్నారు. ద్విచ క్ర, త్రిచక్ర వా హనాలు మంజూరైన లబ్ధి దారులు వారి వినియో గంతో ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల దృష్ట్యా మత్స్యకారులు, ప్రజలు, అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాల తీవ్ర తను గమనిస్తూ తగిన ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. రీల్స్, చేపల వేట కోసమని సాహసాలు చేస్తూ ప్రాణాల మీదికి తెచ్చుకోవద్దని విజ్ఞప్తి చేశారు. అపారమైన నీటి ప్రవా హాలు ఉన్న చోట అజాగ్రత్తగా ఉంటే తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశముందని గు ర్తుచేశారు. ముఖ్యంగా నేటి యువత సోషల్ మీడియా రీల్స్, ఫొటోలు, సరదాల కోసం ప్రమాదకర స్థాయిలో నిండిన చెరువులు, పొంగి పొర్లుతున్న చెక్ డ్యామ్‌ల వద్దకు వెళ్లవద్దని హెచ్చరిం చారు. ఈ లక్కీ డ్రా లో జిల్లా మత్స్య శాఖ అధికారి సాంబశివ రావు, జిల్లా వ్యవసా య అధికారి రవీందర్, ఎల్డియం ఉత్పల్ కుమార్, మత్స్య సంఘాల నాయకులు, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరు లు పాల్గొన్నారు.

# అత్యవసర సమయాలలో తప్ప బయటికి రాకూడదు

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్

జిల్లాలో భారీ వర్షాల దృష్ట్యా జిల్లా పోలీసు యంత్రంగా పూర్తి అప్రమత్త

24/7 అందుబాటులో అత్యాధునిక సదుపాయాలతో డిడిఆర్ఎఫ్ బృందం

యువత జలపాతాల వద్ద, వాగులు, నదుల వద్ద ప్రత్యేక శ్రద్ధ వహించి ఉండాలి

ఎటువంటి అత్యవసర సమయంలోనైనా డయల్ 100 లేదా స్థానిక పోలీసు లను సంప్రదించాలి

ప్రజలు కల్వర్టులపై, బ్రిడ్జిల పైనుండి నీరు ప్రవహించే క్ర మంలో దాటకుండా ఉండా లి

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వాతావరణ శాఖ ఆ దిలాబాద్ జిల్లాకు భారీ వ ర్షాలు సూచించిన దృష్ట్యా జిల్లా ప్రజలకు ఎటువంటి ప్రమాదం తలెత్తకుండా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ సూచనల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా పోలీసు అధికారులు ఎల్లవేళలా అప్రమత్తతతో విధులను నిర్వర్తిస్తుంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్ర త్యేక టెలి కాన్ఫరెన్స్ ఏర్పా టు చేసి జిల్లా పోలీసు అధి కారులకు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు అత్యవసర స మయాలలో తప్ప బయటకి రాకూడదని సూచించారు. ఎటువంటి సమస్యలు ఉన్న అత్యవసర సమయంలో డయల్ 100 కు లేదా స్థానిక పోలీస్ స్టేషన్‌కి సమాచారం అందించాలని సూచించారు. నూతనంగా అందజేసిన అధునాతన పరికరాలతో డిడిఆర్ఎఫ్ బృందం జిల్లాలో 24 గంటలు అందుబా టులో ఉంటుందని, ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగ కుం డా కాపాడతారని తెలిపా రు. జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని పోలీస్ స్టేషన్లలో అప్రమత్తతతో ఉంటుందని తెలిపారు. భారీ వర్షాలు పడి వరదలు సంభవించి న వ్పుడు ప్రజలు కల్వర్ట్ల ను, బ్రిడ్జిలను, గమనిస్తూ దాట కుండా ఉండాలని,బ్రిడ్జిలపై నుండి నీరు ప్రవహించే స మయాలలో ప్రజలు వాటిని దాటకుండా ఉండాలని సూచించారు. యువకులు అ త్యుత్సాహంతో ఉధృతంగా ప్రవహిస్తున్న జలపాతాలు, వాగులు, కాలువలు, నదులు, రిజర్వాయర్లు,చెరువుల వద్దకు వెళ్ళరాదని, జలాశయాలు, చెరువులు, వాగుల వద్ద మత్స్యకారులు, ప్రజలు చేపల వేటకు వెళ్లకుండా ఉండాలని సూచించారు. వర్షం భారీగా ఉన్నప్పుడు పొలాలలో రైతులు విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వ హించాలని, విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చే తులతో తాకకుండా ఉండాలని సూచించారు. చెట్ల కింద, పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాల పక్కన ఉం డకుండా చూడాలని, ముఖ్యంగా విద్యార్థులు, పిల్లలు పాత భవనాలలో ఉండకుండా చూడాలని తెలిపారు.ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న జలపాతాలు, చెరువులు, కుంటలు, అలుగుల దగ్గర, ప్రధాన రహదారులపై ప్రవహించే వాగులు, వంకలు దగ్గర నీటి ప్రవాహం స్థి తిగతులపై ముందస్తు స మాచారం తెలుసుకొని ప్రత్యక్షంగా వెళ్లి పోలీస్ అధి కారులు పర్యవేక్షించాలని తగు జాగ్రత్తలు తీసుకొని ప్రజల రాకపోకలను గమ నించాలని సూచించారు. వాహనదారులు రోడ్లపై ప్ర యాణించేటప్పుడు జాగ్రత్త గా వాహనాలు నడపాలని, నీటి ప్రవాహం, వర్షం వల్ల ఏర్పడిన గుంతలు వాహన దారులకు కనిపించక ప్రమా దానికి గురి అయ్యే అవకాశం ఉందని జాగ్రత్తగా వాహ నాలని నడపాలని సూచించారు. ఇలాంటి ప్రదేశాలలో ప్రత్యేకంగా పోలీసు సిబ్బందిని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు.

## ఆదిలాబాద్ -నిర్మల్- ఆర్మూర్ మధ్య కొత్త రైల్వే ప్రాజెక్టుకు మంజూరు ఇవ్వండి

బిజెపి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలతో కలిసి ఢిల్లీలో రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవతో భేటీ



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 30 ,( ప్రజాజ్యోతి ).**ఆదిలాబాద్ నిర్మల్ ఆర్మూర్ మధ్య కొత్త రైల్వే లైన్ కు అనుమతులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని కోరుతూ గురువారం బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ ఎంపీలు డీకే అరుణ, ఈటెల రాజేందర్, మాధవనేని రఘునందన్ గ, గోడెం నగేష్ ,ఎమ్మెల్యేలు పాయల్ శంకర్ , పైడి రాకేష్ రెడ్డి , ధన్పాల్ సూర్యనారాయణ వీరి తో పాటు నిర్మల్ జిల్లా బీజేపీ అధ్యక్షులు రాథోడ్ తో కలిసి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవతో ఢిల్లీలోని ఆయన కార్యాలయంలో ప్రత్యేక భేటీ అయ్యారు. ఈ అంశంపై వీరి మధ్య సుదీర్ఘ చర్చ జరిగినట్లు సమాచారం. ఈ రైల్వే లైన్ ప్రాధాన్యతను తెలంగాణ ఎంపీలు ఎమ్మెల్యేలు కలిసి వివరించినట్లు తెలిసింది. ఈ రైల్వే లైన్ అనుసంధానాన్ని మెరుగుపరచడం ద్వారా ఉత్తర తెలంగాణలోని వ్యాపారులకు, విద్యార్థులకు, రైతులకు, ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని వారు తెలిపారు. ఈ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేసి, పనులు ప్రారంభించాలని విన్నవించడం జరిగింది. ఈ విషయమై కేంద్ర మంత్రి సానుకూలత వ్యక్తపరిచినట్లు సమాచారం.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో భారీ వర్షాలు కురి సే అవకాశం ఉన్న నేపథ్యం లో సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) పరిధిలోని అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయిలో అప్రమత్తం గా ఉండాలని ఐటీడీఏ ఉ ట్నూరు ప్రాజెక్టు అధికారి మంద మకరందు ఆదేశించా రు. ముఖ్యంగా కంట్రోల్ సెం టర్ సిబ్బంది, వైద్య బృందా లు 24 గంటలపాటు అందు బాటులో ఉండాలని, గ్రామా ల సర్పంచ్‌లు, పటేళ్లు, ఎం పీడీఓలతో నిరంతరం సమ న్వయం కొనసాగిస్తూ పరిస్థి తులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా వెంటనే యుద్ధప్రా తి పదికన స్పందించి సహాయ కచర్యలు చేపట్టడంతో పా టు సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందిం చాలని ఆదేశించారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అన్ని సమాచార మాధ్యమాల ద్వారా అప్రమత్తం చేయా లని అధికారులకు సూచిం చారు. అత్యవసర పరిస్థితులు మినహా ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావద్దని, వాగులు, వంకలు, చెరువులు, నీటిముంపు ప్రాంతాలకు వెళ్లకుండా జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే వర్షపు నీరు నిల్వ ఉండకుండా వెంటనే తొలగించేలా గ్రామాల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. నిల్వనీటి కారణంగా దోమ లు పెరిగి జ్వరాలు, అంటు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అన్ని శాఖలు పరస్పర సమన్వ యంతో పనిచేస్తూ ఎలాంటి అత్యవసర పరిస్థితినైనా స మర్థంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని ప్రాజెక్టు అధికారి మంద మకరందు పేర్కొన్నారు. అత్యవసర సహాయం కోసం సంప్రదించ వలసిన నంబర్లు:టోల్ ఫ్రీ నంబర్: 1800 425 5226 ల్యాండ్‌లైన్: 08731-275226 వివరించారు.

## నిర్మల్ జిల్లా ఇంచార్జి లు ఆరెపల్లి మోహన్, తాహెర్ బిన్ అహ్మద్

**బాసర జూలై 30 (ప్రజా జ్యోతి)**బాసర లోని బాలాలయం లో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆరెపల్లి మోహన్, ఇతర కాంగ్రెస్ పార్టీ నాయకులు...ప్రక్రియ ను వేగవంతం చేసి సహకరించిన అధికారులకు, నాయకులను అభినందించిన

## భారీ వర్షాల నేపథ్యంలో కల్వర్టు, వంతెనలను పరిశీలించిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు

ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

పోలీసు, సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు





**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** భారీ వర్షాల కారణంగా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడిన ప్రాంతాలను సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐ టీడీఏ), ఉట్నూర్ ప్రాజెక్టు అధికారి మంద మకరందు గురువారం సాయంత్రం ప్ర త్యక్షంగా సందర్శించి పరిస్థి తిని సమీక్షించారు. ఈ సం దర్భంగా ఉట్నూర్ మండల కేంద్రంలోని నర్సాపూర్ (జె), నాగపూర్ బ్రిడ్జి, అలాగే ఉ ట్నూర్ గ్రామం పరిసర ప్రాంతాలను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా కల్వర్టు, వంతెనలపై ప్రవహిస్తున్న వరద నీటి పరిస్థితిని పరిశీలించి, ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశిం చారు. ప్రజల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కల గకుండా తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని, అవసర మైన చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్ర మాదకర ప్రాంతాల వద్ద పో లీసులు నిరంతరం అప్రమ త్తంగా ఉండాలని సూచిం చారు. వరద నీరు ఉధృతం గా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రజలను అనుమతించ వద్ద ని, ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా రాకపోకలు సాగించేలా చర్యలు తీసుకోవాలని పోలీసు సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా, గ్రామస్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎలాంటి అత్యవసర పరిస్థితి తలెత్తి నావెంటనే సంబంధిత అధి కారులకు సమాచారం అందించి, వేగంగా సహాయక చర్యలు చేపట్టేలా అన్ని శా ఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. భారీ వర్షాలు కొనసాగే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని, అవసరం లేకుండా వరద ప్రవాహాలు, కల్వర్టు, వాగు లు, వం తెనలు దాటేందుకు ప్రయత్నించవద్దని ప్రాజెక్టు అధికారి విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వాని కి అత్యంత ముఖ్యమని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటా మని తెలిపారు. ఈ తనిఖీ సందర్భంగా పోలీసు శాఖ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎడతెరపి లేని వాన జన జీవనం అతలాకుతలం

పలు కాలనీలు జలమయం

రైతన్న సాగుకు ఊతం

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,జులై 30 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లాలో రెండు రోజులుగా కురుస్తున్న వానతో జన జీవనం అతలాకుతలం అయ్యింది .సాదారణ పనులు వాయిదాతో సరి పెట్టాలిసి వచ్చింది. జిల్లా అంతటా బుధవారం ప్రారంభమైన ఓ మోస్తరు వర్షం అదే రాత్రి నుండి మరుసటి రోజు వరకు గుక్క పట్టకుండా కురుస్తునే వుంది .నిర్మల్ ,భైంసా,ఖనాపూర్ లలో పలు కాలనీలు జలమయం అయినాయి. ఇంద్రనగర్,ఎఎంఅర్ ,ప్రియదర్శిని నగర్, శాంతినగర్ తో పాటు కాలనిల్లో వాన వరదలా పారి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి.

**పరవళ్లు తొక్కిన సోన్ గోదారి**

రెండు రోజుల వానతో నిర్మల్ సమీపంలోని సోన్ గోదారమ్మ పర వళ్లు తోక్కుతు ప్రవహించింది సదర్మట్ ,కడం జల కళతో మురిసింది .చిట్యాల స్వర్ణ వాగు నిండుకుండగా మారింది. సోన్ ,బొప్పారం మద్య అలుగు ఉదృతమై రాకపోకలకు అంతరాయం కలిగింది .ముందుగానే వాహనాలు వేరే దారిని అనుసరించేలా అధికారులు చర్యలు తీసుకున్నారు.

**పాఠశాలలకు సెలవు**

గత రెండు రోజులుగా వాన కురుస్తుండం వలన విద్యార్థుల కు ఏలాంటి ఇబ్బందులు ఎదురవకుండా జిల్లా కలెక్టరు అన్ని యాజమాన్య విద్యాసంస్థలకు గురువారం సెలవు ప్రకటించారు.

**అత్యవసర సాహాయక కేంద్రం**


వానలకు ఏలాంటి సమస్యలు తలెత్తినా సహయక చర్యలు చేయడానికి జిల్లా కలెక్టర్ తో పాటు ,నిర్మల్ మున్సిపల్ అధికారులు హెల్ప్ దేస్క్ ఏర్పాటు చేశారు . 24ఐ7 అందు బాటులో వుండేలా డెస్క్ నెంబరును పలు మాద్యమాల ద్వార చేర వేశారు.



**ఈ వర్షం రైతన్నల సాగుకు ఊతం**

జిల్లా వ్యాప్తంగా నిన్న మొన్నటి వరకు చెరువుల్లో నీరు పాదంము నిగెంత ఉన్న చెరువులోకి నీరు వచ్చి చేరడంతో పశువులకు భూగర్భ జలాలకు ఉపయోగపడుతుందని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బోరు బావుల కింద వరి నాట్లను రైతులు ముమ్మరం చేశారు. ఖానాపూర్ మండల కేంద్ర వద్ద గోదావరి నది పాత సదర్ మార్ట్ ప్రాజెక్ట్ అనకట్ట నుంచి గోదావరి నది ఉరుకులు వేస్తోంది. భారీ వర్షాల వల్ల కడెం పెంబి వాగులు పొంగుతున్నాయి. సోన్ మండలంలోని ధర్మారం సోన్ రహదారి వరదలకు కొట్టుకుపోయిది. వాగులు, ఊర్లలో నీటి ప్రవాహం ప్రారంభం అయింది. దీంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఖరీఫ్ రైతులు వేసుకుంటున్న పత్తి సోయా మొక్కజొన్న వరి పంటలకు ఈ వర్షం ఎంతో ఉపయోగపడడంతో రైతులు ఆనందప డుతున్నారు. మరోపక్క ప్రభుత్వం జలసిరి కార్యక్రమంలో ఇంకుడు గుంతలు కాంపౌండ్ గుంతలు పంటచెళ్ళలో తవ్వించడంతో పడిన వర్షపు నీరు గుంతలలో వచ్చి నిల్వచేరుతాయని దాంతో భూగర్భ జలాలు పెరుగుతాయని అధికారులు చెప్తున్నారు.

# ఉపాధ్యాయుల సామర్థ్య అభివృద్ధి తోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య



ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి మంద మక రందు



**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** ఉపాధ్యాయుల సామర్థ్యా భివృద్ధితోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించ గలం అని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఐ.ఏ.ఎస్. అన్నారు. విద్యాజ్యోతి సమగ్ర ఉపాధ్యా యుల శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఉట్నూర్‌లోని స్థా నిక బి.ఎడ్. కళాశాలలో నిర్వహిస్తున్న ఆంగ్ల ఉపాధ్యాయుల సామర్థ్య పెంపు శిక్షణా కార్యక్రమాన్ని గురువారం సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ (ఐటీడీఏ) ప్రాజెక్టు అధికారి మంద మకరందు, ఐ.ఏ.ఎస్. సందర్శించారు. ఈ సంద ర్భంగా శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థుల అభ్యాస ఫలితాల ను మెరుగుపరచడంలో ఉ పాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. తరగతి గదిలో విద్యార్థి కేంద్రిత బోధన, సులభమైన మరియు ప్రభావవంతమైన ఆంగ్ల భాషా బోధన పద్ధతులను అవలంబించాలని సూచించారు. విద్యార్థుల్లో వినడం, మాట్లాడడం, చద వడం, రాయడం వంటి భా షా నైపుణ్యాలను పెంపొందించే విధంగా బోధన సాగిం చాలని, ప్రతి విద్యార్థి నేర్చుకునే స్థాయిని నిరంతరం అంచనా వేస్తూ అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అంతేకాకుండా, నాణ్యమైన విద్యను అందించేందుకు ఆధునిక బోధనా విధానాలు, సృ జ నాత్మక కార్యకలాపాలు, స మర్థవంతమైన తరగతి ని ర్వహణ, విద్యార్థులలో ఆ త్మవిశ్వాసాన్ని పెంపొందించే బోధనా పద్ధతులను అనుసరించాలని వివరించారు. ఈ కార్యక్రమం లో క్యాంప్ అధికారి మరియు స్థానిక బి.ఎడ్. కళాశాల ప్రిన్సిపాల్ రాథోడ్ మాణిక్ రావు, సహాయ క్యాంప్ అధికారి జాదవ్ విఠల్, ఏసీఎంఓ జగన్, కళాశాల ఉపన్యాసకులు డి.ఆర్.పి.లు, ఆదిలాబాద్ నిర్మల్, జగిత్యాల జిల్లాల నుండి శిక్షణకు హాజరైన ఆంగ్ల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదలపై యంత్రాంగం అప్రమత్తం





ముందస్తు చర్యలకు ఆదే శాలు

ప్రాణ రక్షణే లక్ష్యం

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు

**ఆదిలాబాద్ బ్యూరో, జూలై 30, (ప్రజా జ్యోతి)** రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా "జీరో క్యాజువాలిటీ" లక్ష్యంగా అన్ని శాఖలు సమ న్వయంతో పనిచేసి ముంద స్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు స్పష్టం చేశారు. గురువారం హైదరా బాద్ నుంచి వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వర్షాలు, వరద పరిస్థితులపై సమీక్షించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ప్రజల ప్రాణ రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్న ప్రధాన కార్యదర్శి, అన్ని శాఖ ల అధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండి క్షే త్రస్థాయిలో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. బ్యారేజీలు, రిజర్వాయర్లు, కాలువలు, కాజ్‌వేలను ఎప్పటికప్పుడు ప రిశీలించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గోదావరి పరివాహక ప్రాంతాలు, గతంలో వరద ముంపునకు గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే వర ద ప్రవాహాలను నిరంతరం ట్రాక్ చేస్తూ అవసరమైతే ప్రజలను ముందుగానే సు రక్షిత ప్రాంతాలకు తరలించి పునరావాస కేంద్రాలు సిద్ధం చేయాలని ఆదేశించారు.వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా క్లోరిన్ ట్యాబ్లెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు పీహెచ్‌సీలు, సీహెచ్‌సీలలో అందుబాటులో ఉంచాలని, విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని సూచించారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకు ని అవసరమైతే పాఠశాలలకు సెలవులు ప్రకటించాలని పేర్కొన్నారు.ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, బోట్లు, ఈతగాళ్లు, జేసీబీలు తదితర అత్యవసర వనరులను ముందుగానే సిద్ధంగా ఉంచి ఎలాంటి పరిస్థితి నైనా సమర్థంగా ఎదుర్కొనేలా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లాలో కొన సాగుతున్న భారీ వర్షాలు, వరద పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి వివరాలు అందించారు. జిల్లాలో నిన్న 64.6 మిల్లీ మీటర్లు, నేడు 51.4 మిల్లీ మీటర్ల సగటు వర్షపాతం నమోదైందని తెలిపారు. వాతావరణ శాఖ సూచనల మేరకు రానున్న 12 గంటల పాటు రెడ్ అలర్ట్ కొనసాగ నున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండేలా చ ర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సాత్నాల ప్రాజెక్టు కు ప్రస్తుతం 6,476 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవు తుండగా పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. మత్తడి వాగు ప్రాజెక్టుకు అధిక వరద ప్రవాహం వస్తుండటంతో ఐదు గేట్లలో నాలుగు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చే స్తున్నామని చెప్పారు. జిల్లా లో మొత్తం 67 లో-ల్యాండ్ కాజ్‌వేలు ఉండగా, వాటిలో 40 కాజ్‌వేలపై రాకపోకలు కొనసాగుతున్నాయి. మిగిలి న 27 కాజ్‌వేలపై నీరు ప్రవహిస్తున్నందున ప్రజలు, వాహనాలు వాటిని దాటకుండా పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖలు సంయుక్తంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాయని తెలిపారు. భారీవర్షాల కారణంగా కొన్ని ప్రాంతాల్లో ఇళ్లు, పశువులు, కల్వర్టులు, రిటైనింగ్ వాల్స్ తదితర మౌలిక వసతులకు స్వల్ప నష్టం వాటిల్లిందని, నష్టాలను అంచనా వేసి బాధితులకు తక్షణ సహాయం అందించే చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. దెబ్బతిన్న మౌలిక వసతుల పునరుద్ధరణ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, ప్రాజెక్టులు, వాగులు, ట్యాంకుల నీటి మట్టాలను కలెక్టర్లు, హెల్పర్లు, సంబంధిత శాఖల అధికారులు నిరంతరం పర్యవే క్షిస్తున్నారని, అత్యవసర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించేలా యంత్రాంగాన్ని సిద్ధంగా ఉంచామని వివరించారు.ఖండాల, పాచ్చర, కుంటాల జలపాతాలు సహా అన్ని పర్యాటక ప్రాంతాలకు పర్యాటకుల ప్రవేశాన్ని అటవీ శాఖ సమన్వయంతో నిలిపివేసినట్లు తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో ఎటు వంటి ప్రాణనష్టం నమోదు కాలేదని, నీటిమునిగిన రెండు మార్గాల్లో ట్రాఫిక్ ను ప్రత్యామ్నాయ రహదారుల ద్వారా మళ్లించామని, ఎస్ డీఆర్ఎఫ్ బృందాలు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉన్నా యని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఆర్. ఎస్ చిత్రు, జిల్లా వ్యవసాయ శాఖ రవీం దర్, జిల్లా పంచాయతీ అధికారి రమేష్, డి ఎంఅండ్ ఎచ్ ఓ డా. సాధన, ఆర్ బి ఈ ఈ రమేష్, పంచా యతీ రాజ్ ఈ ఈ శివరాం,మున్సిపల్ కమిషనర్ జగ దీశ్వర్ గౌడ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బాధితులకు అండగా ఉంటాం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

--నేరడిగొండలో వర్షానికి కూలిన ఇళ్ల పరిశీలన.. బాధితులకు తక్షణ ఆర్థిక సాయం అందజేత

**నేరడిగొండ జూలై 30 (ప్రజాజ్యోతి):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఇళ్లు కోల్పోయిన కుటుంబాలను ప్రభుత్వం మరియు వ్యక్తిగత స్థాయిలో అన్ని విధాలా ఆదుకుంటామని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ ఇచ్చారు. నేరడిగొండ మండల కేంద్రంలో కురిసిన భారీ వర్షానికి మొహమ్మద్, ఈశ్వరి బాయిలకు చెందిన ఇళ్లు ప్రమాదవశాత్తు కూలిపోయాయి. ఈ విషయం తెలిసిన వెంటనే ఎమ్మెల్యే అనిల్ జాదవ్ శనివారం అక్కడకు చేరుకుని కూలిన ఇళ్లను ప్రత్యక్షంగా పరిశీలించారు. బాధితులకు ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే, తన సొంత నిధుల నుంచి తక్షణ వ్యక్తిగత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. త్వరలోనే బాధితులకు కొత్త ఇళ్లు మంజూరు చేయిస్తామని భరోసా ఇచ్చారు. మండలంలో వర్షాల వల్ల నష్టపోయిన ప్రజల జాబితాను తక్షణమే సిద్ధం చేయాలని తహసీల్దార్, ఎంపీడీవోలను ఎమ్మెల్యే ఆదేశించారు. మండలంలో ఎక్కడ ఏ రకమైన ఆస్తి లేదా ప్రాణ నష్టం జరిగినా వెంటనే సమాచారం అందించాలని అధికారులకు సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ వర్ష బాధితులకు అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి, ఉప సర్పంచ్ గులాబ్, మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, మాజీ జడ్పీటీసీ పండరీ, నాయకులు సాబ్లే సంతోష్, రాథోడ్ సురేందర్, సుజీల్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధి నుండి దౌడాపూర్ ఉన్న లో లెవెల్ వంతనపై వరద నీరు




**బాసర జూలై 30 (ప్రజా జ్యోతి)**బాసర మండల కేంద్రంలోని లబ్ధి నుండి దౌడాపూర్ వరకు ఉన్నలో లెవెల్ వంతెన పై నుండి వరద నీరు ప్రవహిస్తోందిలోతట్టు గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బాసర మండల తహసిల్దార్ పవన్ చంద్ర ఎంపీడీవో దేవేందర్ పోలీస్ అధికారులు వంతెన దాటేందుకు ప్రయత్నించ వద్దని బాసర పోలీసులు సూచించారు

## నేరడిగొండ మండలంలో వర్షం బీభత్సం... పశువుల పాక నేలమట్టం



**నేరడిగొండ, జూలై 30 (ప్రజా జ్యోతి):** మండలంలోని కుంటాల (కే) గ్రామంలో కురిసిన భారీ వర్షానికి రాథోడ్ సచిన్ కుమార్ కు చెందిన పశువుల పాక గురువారం పూర్తిగా కూలిపో యింది. ఈ ప్రమాదంలో పాకలో ఉన్న ఒక ఎద్దుకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన గ్రామస్తులు వెంటనే పశు వైద్య డాక్టర్ రాథోడ్ జీవన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన డాక్టర్ జీవన్, గ్రామానికి చేరుకొని గాయపడిన ఎద్దుకు అత్యవసర వైద్యాన్ని అందించారు. సమయానికి స్పందించి వైద్యం అందించిన డాక్టర్ జీవన్ కు, సహాయం చేసిన గ్రామస్తులకు పశువుల యజమాని సచిన్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## ఫిన్లాండ్ వెళ్లొచ్చిన మండల ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రిచే సన్మానం



**జన్నారం,జూలై30(ప్రజాజ్యోతి)** ఫిన్లాండ్ విదేశీ ఎక్స్పోజర్ విజిట్ కు ఎంపికై విజయవంతంగా పర్యటన పూర్తి చేసుకొని వచ్చిన జన్నారం మండలానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులను సీఎం రేవంత్ రెడ్డి మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. విదేశీ విద్య అధ్యయనానికి ఫిన్లాండ్ దేశానికి వెళ్లి, పిల్లాడు విద్యా వ్యవస్థ పై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ అడ్మిషన్లను గణనీయంగా పెంచినందుకుగాను జన్నారం మండలంలోని కిష్టాపూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఆంగ్ల ఉపాధ్యాయులు దాముఖ కమలాకర్, ఎంపీపీఎస్ అక్క పెల్లి గూడెం ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ లను హైదరాబాద్ జూబ్లీహిల్స్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి వారిని మెమొంటో శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్రటరీ డాక్టర్ యోగితా రానా, విద్యాశాఖ కమిషనర్లు నవీన్ నికోలస్, దేవసేన, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ రమేష్, జన్నారం మండల విద్యాధికారి భానోత్ రాజేందర్, కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గుండ రాజన్న తదితరులు పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సన్మాన అందుకున్న ఉపాధ్యాయులు దాముక కమలాకర్ జాజాల శ్రీనివాస్ లను జిల్లా విద్యాధికారి తో పాటు మండల విద్యాధికారి ఉపాధ్యాయులు అభినందించారు.

# భారీ వర్షాల నేపథ్యంలో 39వ డివిజన్‌లో మేయర్ ధర్ని మధుకర్ పర్యటన

**మున్సిపల్ అధికారులకు పలు ఆదేశాలు ,**

**డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచన**

**మంచిర్యాల, 30 జూలై (ప్రజాజ్యోతి):** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 39వ డివిజన్‌లో నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిశీలించేందుకు మేయర్ ధర్ని మధుకర్ గురువారం పర్యటించారు. ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు 39వ డివిజన్ కార్పొరేటర్ పూదరి సునీత--ప్రభాకర్‌తో కలిసి బాధిత ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హమాలివాడలోని పోచమ్మ గుడి వెనుక నుంచి వచ్చే డ్రైనేజీ నీరు, అలాగే 57వ డివిజన్ నుంచి ప్రవహిస్తున్న మురుగునీటి కారణంగా సీతారామ కాలనీ, బృందావన కాలనీ, వాసుదేవ కాలనీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కార్పొరేటర్ మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం పోచమ్మ టెంపుల్ బ్యాక్‌సైడ్ నుంచి సీతారామ కాలనీ మీదుగా వాసుదేవ కాలనీ వరకు కొత్త డ్రైనేజీ నిర్మించాలని, 57వ డివిజన్ నుంచి వచ్చే నీటిని మళ్లించేలా బోరింగ రాజారాం ఇంటి నుంచి బృందావన కాలనీ కల్వర్ట్ వరకు డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, అదేవిధంగా బృందావన కాలనీ సమీపంలో కొత్త కల్వర్ట్ నిర్మించాలని కార్పొరేటర్ పూదరి సునీత--ప్రభాకర్



మేయర్‌ను కోరారు. అనంతరం మేయర్ ధర్ని మధుకర్ మాట్లాడుతూ, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులు మంజూరు చేయించి వీలైనంత త్వరగా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపల్ అధికారులు అప్రమత్తంగా ఉండి తక్షణ చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 39వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంగ బాలాజీ, జిట్ట శ్రీనివాస్, దుస్స తిరుపతి, రౌతు రవికుమార్, యాదల విజయ్, రాజేష్, కీర్తి నవీన్‌తో పాటు కాలనీవాసులు సామల శంకరయ్య, సిరిపురం రాజయ్య, ఆవిడపు సతీష్, ఆవిడపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ఉద్యోగాలు, వివాహం, అధిక వేతనాల పేరుతో వచ్చే మోసపూరిత ఆఫర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**సఖి కేంద్రం ప్రతినిధులు**

**తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో అవగాహన కార్యక్రమం**






**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల, మంచిర్యాలలో గురువారం అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఎన్ఎస్ఎస్--2 కో-ఆర్డినేటర్ పి. సత్యరాణి ఆధ్వర్యంలో సఖి కేంద్రం ప్రతినిధుల సహకారంతో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సఖి కేంద్రం ప్రతినిధులు విద్యార్థినులకు మహిళల అక్రమ రవాణా, దానికి దారితీసే కారణాలు, హెచ్చరిక సంకేతాలు, నివారణ చర్యలు, చట్టపరమైన రక్షణ అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. తప్పుడు ఉద్యోగాల పేరుతో, వివాహాల పేరుతో, అధిక వేతనాలు ఇస్తామని చెప్పి మోసగించే వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా ఆఫర్లు ఎదురైనప్పుడు వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో మహిళలు 181 మహిళా హెల్ప్‌లైన్ సేవలను వినియోగించుకోవచ్చని, కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సహాయ సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. సమస్యలను దాచిపెట్టకుండా వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. మహిళల భద్రతకు అప్రమత్తత, అవగాహన, సమయానికి ఫిర్యాదు చేయడం అత్యంత ముఖ్యమని వక్తలు సూచించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యం

**జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్**

**24 గంటల కమాండ్ కంట్రోల్ రూమ్**

**- హెల్ప్‌లైన్ ప్రారంభం**



**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లాలో ప్రజలకు అత్యవసర వైద్య సేవలను మరింత వేగంగా అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో 24 గంటల కమాండ్ కంట్రోల్ రూమ్ మరియు హెల్ప్‌లైన్ నంబర్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ, "జిల్లా ప్రజల ఆరోగ్యమే మా ప్రాధాన్యం" అనే లక్ష్యంతో ఈ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా అత్యవసర పరిస్థితులు, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు ప్రజలు కమాండ్ కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ ద్వారా సంప్రదించి వైద్య సేవలను పొందవచ్చన్నారు. ముఖ్యంగా అంటువ్యాధులు ప్రబలిన సందర్భాల్లో, ప్రజారోగ్యానికి సంబంధించిన అత్యవసర పరిస్థితుల్లో ఈ సేవలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, వైద్య ఆరోగ్యశాఖ సంచాలకులు విశ్వేశ్వర్ రెడ్డి, ఎపిడెమియాలజిస్ట్ సుమన్, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, సీహెచ్‌వో కాకినాడ వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది నీలిమ, సురేందర్, రవికిరణ్, రాజేష్, వసుమతి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో చేపల వేటకు వెళ్లవద్దు

**జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్**



**మంచిర్యాల, 30 జూలై (ప్రజాజ్యోతి):** జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున మత్స్యకారు లు అప్రమ త్తంగా ఉండాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్ గురువారం విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల కారణంగా గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో చేపల వేటపై తాత్కాలిక నిషేధం అమల్లో ఉన్నందున, ఎట్టి పరిస్థితుల్లోనూ మత్స్యకారులు చేపల వేటకు వెళ్లరాదని సూచించారు. అలాగే చెరువులు, వాగులు, కాలువలు, రిజర్వాయర్ల వద్దకు చేపల వేట కోసం గానీ, సరదాగా ఈత కొట్టేందుకు గానీ ఎవరూ వెళ్లవద్దని హెచ్చరించారు. చెరువులు, కుంటల్లో చేపల కోసం ఏర్పాటు చేసిన జాలీలు, వలలను వెంటనే తొలగించాలని మత్స్యశాఖ కోరింది. ఈ ఆదేశాలను ఉల్లంఘించినట్లయితే సంబంధిత మత్స్యకారుల లైసెన్సులు, మత్స్యకార సంఘాల రిజిస్ట్రేషన్లపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా గోదావరి ప్రవాహిక మండలాల్లోని గ్రామాల్లో గ్రామపంచాయతీల ద్వారా టామ్‌టామ్ ప్రచారం నిర్వహించి, మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. గోదావరి నది, రిజర్వాయర్లలో చేపల వేటపై అమల్లో ఉన్న నిషేధాన్ని ప్రతి మత్స్యకారుడు తప్పనిసరిగా పాటించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి ఆర్. అవినాష్ విజ్ఞప్తి చేశారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు

**పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు**



**జన్నారం,జూలై30(ప్రజాజ్యోతి)** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు వాగులు,వంకలు పొంగి పొర్లు తున్నాయి. సమీ పంలో ఉన్న కలమడుగు, బాదంపెల్లి గోదా వరి లు ఉధృతం గా ప్రవహిస్తున్నాయి.పలు కాలనీలు చెరువులను తలపిస్తున్నాయి.మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీ పూర్తిగా జలమయం కావడంతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు.పోలీస్ స్టేషన్ సమీపంలోని వాగు ఉధృతం గా ప్రవహిస్తుండడంతో వాగు సమీపంలో ఉన్న బుడగజంగాల కాలనీవాసుల ఇళ్లలోకి నీరు చేరడంతో ఇబ్బందులు పడుతున్నారు. కలమడుగు,బాదంపెల్లి గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఎస్.ఐ ఉదయ్ కిరణ్,తహశీల్దార్ బక్కయ్య లు అక్కడికి వెళ్లి పరిస్థితులను గమనించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.ఐ ఉదయ్ కిరణ్,తహశీల్దార్ బక్కయ్య లు మాట్లాడుతూ గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కడం డ్యాం 16 గేట్లు ఎత్తివేయడంతో కలమడుగు, బాదం పెల్లి,ధర్మారం, గోదావరి నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని గోదావరి నది పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజలు, మత్స్యకారులు, గొర్రెల కాపరులు ఎవరు కూడా గోదావరి సమీపంలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసరమైతే తప్ప ఎవరు కూడా బయటకు వెళ్లవద్దని సూచించారు.

# రాంనగర్ బ్రిడ్జిని పరిశీలించిన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా





భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన

**మంచిర్యాల, 30 జులై (ప్రజాజ్యోతి):** భారీ వర్షాల నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్ బెల్లంపల్లి పట్టణంలోని 27వ, 33వ వార్డుల మధ్య ఉన్న రాంనగర్ బ్రిడ్జిపై వరద నీరు ఉప్పొంగి ప్రవహిస్తున్న పరిస్థితిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్‌తో కలిసి బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకల పరిస్థితిని సమీక్షించారు. పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ శాఖల అధికారులతో పాటు ప్రజాప్రతినిధులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ, భారీ వర్షాల కారణంగా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఉప్పొంగి ప్రవహిస్తున్న వాగులు, కాలువలు, బ్రిడ్జిలను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటేందుకు ప్రయత్నించవద్దని హెచ్చరించారు. అధికారులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డులు, బ్యారికేడ్లను గౌరవిస్తూ పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, చిన్నారులను నీటి ప్రవాహాల వద్దకు వెళ్లనివ్వకుండా తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపారు. ఈ పరిశీలనలో బెల్లంపల్లి సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, 27వ, 33వ వార్డుల కౌన్సిలర్లు, బెల్లంపల్లి వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాసరావు, బెల్లంపల్లి రూరల్ సీఐ హనుక్, ఇతర ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ అభివృద్ధికి రమణారావు అందించిన సేవలు చిరస్మరణీయము



శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్

పదవీ విరమణ పొందనున్న ఏజీఎం రమణారావును ఘనంగా సన్మానం



పచ్చదన పరిరక్షణకు ప్రాధాన్యం.. ఏరియా వర్క్‌షాప్‌లో మొక్క నాటిన జీఎం మునిగంటి శ్రీనివాస్

**మంచిర్యాల, 30 జులై (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ అభివృద్ధికి రమణారావు అందించిన సేవలు చిరస్మరణీయమని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అన్నారు .శ్రీరాంపూర్ ఏరియా ఏజీఎం (ఈ అండ్ ఎం) టి. రమణారావు ఈ నెలాఖరుతో పదవీ విరమణ పొందనున్న సందర్భంగా గురువారం ఏరియా వర్క్‌షాప్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ శాలువాతో రమణారావును సత్కరించి, వారి విశిష్ట సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అభివృద్ధికి రమణారావు అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ముఖ్యంగా శ్రీరాంపూర్ ఇంజినీరింగ్ విభాగంలో ఆయనకు ప్రత్యేక స్థానం ఎల్లప్పుడూ ఉంటుందని పేర్కొన్నారు. మృదుస్వభావి, మితభాషి అయిన రమణారావు విధి నిర్వహణలో మాత్రం నిబద్ధత, నిజాయితీ, క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారని ప్రశంసించారు. తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడమే కాకుండా, తన ఆధ్వర్యంలోని అధికారులు, ఉద్యోగులు కూడా విధులను సమర్థంగా నిర్వహించేలా మార్గనిర్దేశం చేశారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం రమణారావు ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యుల మధ్య ఆనందంగా జీవించాలని జీఎం ఆకాంక్షించారు. అనంతరం ఏరియా వర్క్‌షాప్ ప్రాంగణంలో బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, పదవీ విరమణ పొందనున్న ఏజీఎం రమణారావుతో కలిసి జీఎం మునిగంటి శ్రీనివాస్ మొక్కను నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, ఎస్‌వో-2 టు జీఎం కృష్ణప్రసాద్, డీజీఎం (ఈ అండ్ ఎం) సురేష్, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, డీజీఎం (ఫారెస్ట్) హరినారాయణ, సంక్షేమ అధికారి రమేష్ నాయక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అప్రమత్తం.....

ప్రజారోగ్య పరిరక్షణకు విస్తృత చర్యలు

– జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ




**మంచిర్యాల, 30, జూలై (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లాలో కురు స్తున్న భారీ వర్షాల కారణంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజారోగ్య పరి రక్షణ కోసం జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పలు అత్యవసర చర్యలు చేపట్టి నట్లు జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో వరద ప్రభావిత గ్రామాలు, కాలనీలలో ప్రత్యేక వైద్య బృందాలను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. జ్వరాలు, విరేచనాలు, డెంగ్యూ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తూ ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తున్నట్లు, ప్రజలకు అవసరమైన మందులు, ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు, క్లోరిన్ మాత్రలు, ఇతర అత్యవసర వైద్య సామగ్రిని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వెల్లడించారు. తాగునీటి వనరుల పరిశుభ్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టి, నీటి నమూనాలను సేకరించి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దోమల నివారణ చర్యల్లో భాగంగా యాంటీ లార్వల్ కార్యక్రమాలు, ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరం చేసినట్లు తెలిపారు. వరదల అనంతరం వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు తప్పనిసరిగా సురక్షితమైన తాగునీటిని మాత్రమే వినియోగించాలని, భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి వినియోగించిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, వరద నీటిలో అనవసరంగా నడవకూడదని సూచించారు. ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలను కూడా విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఇన్సిడెంట్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఇరవై నాలుగు గంటలూ, వారంలో ఏడు రోజులూ నిరంతరం పనిచేస్తూ అత్యవసర సమాచారాన్ని స్వీకరించి తక్షణ చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు. అత్యవసర ఆరోగ్య సహాయం కోసం 9517225456 హెల్ప్‌లైన్ నంబర్‌ను ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని, ఎలాంటి ఆరోగ్య అత్యవసర పరిస్థితులు తలెత్తినా వెంటనే ఈ నంబర్‌ను సంప్రదించాలని జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## కీ రోల్‌లో తమ్మినేని వాణి

**శ్రీకాకుళం :** మాజీ స్పీకర్, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాం కుటుంబం చుట్టూ ప్రస్తుతం చట్టపరమైన ఉచ్చు బిగుస్తోంది. శ్రీకాకుళం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో బతికున్న వ్యక్తిని చనిపోయినట్లు చూపి, నకిలీ డెత్ సర్టిఫికెట్లు, ఫోర్జరీ వారసత్వ పత్రాలు సృష్టించి రూ.4 కోట్ల విలువైన భూమిని కొట్టేసేందుకు కుట్ర పన్నిన కేసులో తమ్మినేని కుటుంబం ఇరుక్కుపోయింది. ఈ కేసులో హైకోర్టు నుంచి తమ్మినేని సీతారాం, ఆయన భార్య తమ్మినేని వాణిలకు తాత్కాలిక ముందస్తు బెయిల్ లభించినప్పటికీ, కుమారుడు చిరంజీవి నాగ్‌కు మాత్రం బెయిల్ నిరాకరించడంతో సీతారాం తీవ్ర ఇరకాటంలో పడ్డారు. దీనికి తోడు, ఆమదాలవలస పరిధిలోని ఫాఖీ కాలేజీ వెనుక ఉన్న దళిత కుటుంబం భూమిని ఆక్రమించారంటూ వాణిపై తాజాగా మరొక ఫిర్యాదు పోలీసులకు అందిందిఆముదాలవలస నియోజకవర్గ పరిధిలో తమ్మినేని సీతారాం కేవలం పేరుకే ప్రజాప్రతినిధిగా, స్పీకర్‌గా ఉండేవారని, అసలు దాన్ పాత్ర పోషించింది మాత్రం ఆయన భార్య తమ్మినేని వాణినే అనే టాక్ బలంగా ఉంది. సీతారాం సంపాదించిన రాజకీయ పదవులు, అధికారాన్ని అడ్డుపెట్టుకుని వెనుకుండి సెటిల్మెంట్లు, భూ

# జిల్లాల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యం లో జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉంది

**భద్రత చర్యలు భాగం గా, తాళ్లు(రోప్) లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్, రెస్క్యూ బోట్లు,మైక్ సెట్,టార్చ్ లైట్లు, బారికెట్లు సిద్ధంగా ఉంచాం జిల్లాలోని లో లెవెల్ వంతెనలు, ప్రమాదకర వాగుల వద్ద పోలీసు అధికారులు,సిబ్బంది విధి నిర్వహణలో ఉన్నారు:బి**

**క్షేత్రస్థాయిలో ముంపు ప్రాంతాలైన కాగజ్నగర్ వట్టివాగు,దహేగం, పెంచికల్పేట్ వరద ఉధృతి గల వాగులు వంతనాలను పరిశీలించి:బి పోలీసు అధికారులకు ఎస్డిఆర్ఎఫ్ ా న్స్క్యూ టీం బృందాలకు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించా లని,సూచించిన:బి**

**కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్:బిబి**

**జూలై 30, సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:బి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో భారీ వర్షాల నేపథ్యంలో కొమురం భీం, ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నీతిక పంత్ జిల్లాలో క్షేత్రస్థాయిలో వరద ముంపు ప్రాంతాలను పరిశీలించారు.కొమురం భీం,ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజక వర్గంలోని సిర్పూర్ కాగజ్ నగర్ పెద్దవాగు, దహేగాం పెంచికల్పేట్ ప్రాంతాల్లోని వరద ఉధృతి గల వాగులను, వంతెనలను పరిశీలించారు. జిల్లాల కురుస్తున్న ఎడతెరిపి భారీ వర్షాలకు జిల్లా పోలీస్ శాఖ అప్రమత్తం గా ఉందని అన్నారు. భద్రత చర్యలు భాగంగా తాళ్లు (రోప్) లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్,రెస్క్యూ బోట్లు, మైక్ సెట్, టార్చ్ లైట్లు, బారికెట్లు, సిద్ధంగా ఉంచామని అన్నారు. లో లెవెల్ వంతెనలు ప్రమాదకర వాగుల వద్ద పోలీసు అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఉన్నారని అన్నారు. పోలీసు అధికారులకు ఎస్ డి ఆర్ ఎఫ్, రెస్క్యూ టీం బృందాలు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని ఆదేశిస్తూ సూచనలు అందజేసిన జిల్లా ఎస్పీ నీతిక పంత్, అనంతరం ఎస్పీ నీతికపంత మాట్లాడుతూ... లైఫ్ జాకెట్స్,లైఫ్ బాయ్స్,రోప్స్ అందుబాటులో ఉంచుకోవాలని, జాగ్రత్తలు పాటిస్తూ విధులను వర్తించాలని పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ భద్రత చర్యలు కట్టుదిట్టం చేశామని పేర్కొన్నారు. ప్రమాదకర వాగులు వంతెనల వద్ద పోలీస్ సిబ్బంది విధుల్లో ఉన్నారని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్త సహాయక చర్యలు కట్టుదిట్టం చేయాలని అధికారులను సూచించారు. అత్యవసర పరిస్థితి ఎదుర్కొన్న,వెంటనే100/ 112 లేదా సమీప పోలీస్ స్టేషన్ కు సంప్రదించాలని పేర్కొన్నారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో జిల్లా పోలీస్ శాఖ కీలక సూచనలు అందజేశారు. కురుస్తున్న భారీ వర్షాల సందర్భంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద ఉధృతి సమయంలో వాగులు వంతెనలు దాటద్దని అన్నారు. పంపు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహకరించాలని అన్నారు. వర్షాలు తగ్గిన తర్వాతనే ప్రజలు వాగులు వంతెనలు దాటి ఎందుకు అనుమతి ఇవ్వాలని అధికారులను సూచించారు. వరదలు అధికంగా ఉన్న సమయంలో రాకపోకలు నిలిపివేయాలని తెలిపారు. రానున్న నాలుగు రోజులపాటు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వాగులు వంతెనలు చెరువులు నదులు కల్వర్టులు లో లేవాలి బ్రిడ్జిల వద్ద వెళ్లకుండా ప్రభుత్వం గా ఉండాలని సూచించారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రయాణాలు చేయవద్దని పోలీస్ శాఖ ప్రజల భద్రత కోసం వరద ప్రభావిత ప్రాంతాలు లో లెవెల్ బ్రిడ్జిల వద్ద ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.













**ప్రజలకు జిల్లా ఎస్పీ నీతిక పంత్ సూచనలు**

వరద నీరు ఉధృతం గా ప్రవహిస్తున్న నీటి లోకి ఎట్టి పరిస్థితుల్లోనూ దిగవద్దని జిల్లా ఎస్పీ నీతికపత్ ప్రజలకు సూచించారు.చేపల వేట కోసం వాగులు చెరువులు నదుల వద్దకు వెళ్ళవద్దని అన్నారు.నీటిలో మునిగిపోయిన కల్వర్టులు,వంతనాలు లేదా వాగులను దాటేందుకు ప్రయత్నించ వద్దని అన్నారు. పశువులను మేతకు తీసుకెళ్లేవారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలని అన్నారు.విద్యుత్ స్తంభాలు తెగిపోయిన విద్యుత్ తీగల కు దూరంగా ఉండి వెంటనే సంబంధిత శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు నీటి ప్రవాహాలు,విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. శిధిలవస్థలో ఉన్న లేదా కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలో నివసించ వద్దని అన్నారు. అత్యవసరం కానీ దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని అన్నారు. వాహనాలు అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దని అన్నారు. సెల్ఫీలు రిల్స్ లేదా ఇతర వినోదాల కోసం వరద ప్రాంతాలు, వాగులు,చెరువులు, జలపాతాల వద్దకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకో వద్దని జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల సూచనలను తప్పని సరిగా పాటించాలని జిల్లా ఎస్పీ నీతిక పంత్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## సాంగ్విలో గోడ కూలి ప్రమాదం తప్పింది..

**సంఘటన స్థలాన్ని పరిశీలించి, బాధిత కుటుంబానికి భరోసా**

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ సుజాయిత్ ఖాన్**

**ఉప్పొంగిన ఒర్రె 20 గ్రామాలకు రాకపోకలు నిలిచివేత**



**కేరమేరి జూలై 30ప్రజా జ్యోతి** కెరమెరి,మండల లోని రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సాంగ్వి--కేలి బీ గ్రామాల మధ్య ఉన్న ఒర్రె ఉప్పొంగి ప్రవహిస్తోంది. వరద ఉధృతి కారణంగా మహారాష్ట్ర సరిహద్దు గ్రామాలతో పాటు ఇందాపూర్, ఖైరి, గోందుగూడ తదితర సుమారు 20 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా, బుధవారం రాత్రి సాంగ్వి గ్రామంలో ఓ ఇంటి గోడ కూలిపోవడంతో తృటిలో ప్రమాదం తప్పింది. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహమ్మద్ సుజాయిత్ ఖాన్, స్థానిక సర్పంచ్ కార్వెత విమల--బాపూరావుతో కలిసి ఘటన స్థలాన్ని సందర్శించి బాధితురాలికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వ పరంగా సహాయం అందేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామంలోని ఓ కాలనీలో వరద నీరు ఇండ్ల మధ్య చేరి ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీడీవో అంజత్ పాషా దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తహసీల్దార్ నాగార్జున, ఎస్సై శ్రీకాంత్‌తో కలిసి ఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇళ్లలోకి నీరు చేరకుండా ఆయిల్ ఇంజిన్ ద్వారా వెంటనే నీటిని తొలగించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. అనంతరం సాంగ్వి--కేలి బీ గ్రామాల మధ్య ఉప్పొంగి ప్రవహిస్తున్న ఒర్రెను పరిశీలించిన అధికారులు, వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నందున ప్రజలు నీటిని దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు.

## భారీ వర్షాల కారణంగా ప్రజల అప్రమత్తంగా ఉండాలి



**కేరమేరి జూలై 30ప్రజా జ్యోతి** కేరమేరి మండలంలోని తుమ్మగూడ గ్రామపంచాయతీ లొజిల్లా వ్యాప్తంగా రెండు రోజులు భారీ వర్షం పడడంతో గౌరవనీయులైన డీఎల్‌పీఓ ఎంఆర్ఓ ఎంపీడీఓ , ఎంపీఓ మరియు తుమ్మగూడ గ్రామపంచాయతీ భీంరావ్ సర్పంచ్ కలిసి తుమ్మగూడ గ్రామపంచాయతీ పరిధిలోని గోర్యగూడ వాగు వద్ద వరద పరిస్థితులను పరిశీలించారు. భారీ వర్షాల కారణంగా నీటమునిగిన, లో-లెవల్ వంతెన/రహదారి వద్ద ప్రజల రాకపోకలను నిలిపివేసి, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు భద్రతా చర్యల్లో భాగంగా బ్యారికేడ్లు ఏర్పాటు చేశారు. తుమ్మగూడ గ్రామపంచాయతీ గల గ్రామాలు కోలంగూడ, గొర్యగూడ, టెమ్లాగూడ, సోమ్లాగూడ, చిత్తగూడ, తుమ్మగూడ, కట్టి గూడ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారులు సూచించిన భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని కోరారు..

# నీట మునిగిన శ్రీలంక కాలనీ ని పరిశీలించిన సి.ఐ



ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన



**జన్నారం,జూలై30(ప్రజాజ్యోతి)** రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండల కేంద్రంలోని పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీలంక కాలనీ పూర్తిగా జలమయం కావడంతో కాలనీ వాసుల ఇళ్లలోకి నీరు చేరి బయటకు రాకుండా ఇబ్బందులు పడుతున్నారు.అంతేకాకుండా జన్నారం నుండి ధర్మారం వెళ్లే ప్రధాన రహదారిపై నీరు ప్రవహిస్తుంది. ఈ విషయం తెలుసుకున్న లక్షెటిపేట సి.ఐ రమణా మూర్తి ఎస్.ఐ ఉదయ కిరణ్ తో కలిసి సందర్శించారు.రహదారిపై నుండి వరద నీరు ప్రవహిస్తుండడంతో ఆ రహదారిపై నుండి ఎవరు వెళ్లకుండా రెండువైపులా బారికేడ్లు ఏర్పాటు చేసి సిబ్బందిని ఉంచారు. ప్రధాన రహదారిపై పడ్డ భారీ వృక్షం తొలగింపు జన్నారం మండలంలోని చింతగూడ మహ్మదాబాద్ మధ్యలో ప్రధాన రహదారిపై భారీ వృక్షం పడి రాకపోకలు నిలిచిపోయాయి.వెంటనే సి.ఐ రమణా మూర్తి జేసిబి సహాయంతో ఆ చెట్టు ను తొలగించి రాకపోకలకు సుగమం చేశారు.ఈ సందర్భంగా సి.ఐ రమణా మూర్తి మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో కడెం ప్రాజెక్టు 16 గేట్లు ఎత్తివేయడంతో సమీపంలో ఉన్న కలమడుగు, ధర్మారం, బాదం పెల్లి ,చింతగూడ తపాలాపూర్, గోదావరి నదులు ఉదృతంగా ప్రవహిస్తున్నాయని కావున నదీ పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటువైపు ఎవరు వెళ్లకూడదని సూచించారు. అత్యవసరమైతే తప్ప బయటికి రావద్దని తెలిపారు.

# ఎడతెరిపి వర్షాలకు డ్రైనేజీలు పొంగిపొర్లి రోడ్లపై మురుగు నీరు..

అధికారుల కోసం ఎదురుచూడకుండా స్వయంగా రంగంలోకి దిగిన గ్రామస్తులు



**జూలై 30, సిర్పూర్(టి) కానిస్టేన్సి రెస్పాండెంట్ ప్రజా జ్యోతి:బిబి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపం చాయతీలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామం అతలాకుతలమైంది. గ్రామంలోని ప్రధాన డ్రైనేజీ కాలువలు పూర్తిగా నిండిపోవడంతో పాటు చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు, మట్టి పేరుకుపోవడం వల్ల వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేక రోడ్లపైకి పొంగిపొర్లింది. ఫలితంగా గ్రామంలోని పలు వీధులు నీటమునిగాయి. కొన్ని లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి కూడా నీరు చేరడంతో కుటుంబాలు తీవ్ర ఆందోళనకు గురయ్యాయి. గ్రామంలోని ప్రధాన రహదారులు చిన్నచిన్న వాగులను తలపించేలా మారాయి. రోడ్లపై నిలిచిన మురుగు నీటితో ప్రజలు బయటకు రావడానికి కూడా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చిన్నారులు పాఠశాలలకు వెళ్లడం, వృద్ధులు ఆసుపత్రులకు చేరుకోవడం, రైతులు వ్యవసాయ పనులకు వెళ్లడం కూడా కష్టసాధ్యంగా మారింది. ద్విచక్ర వాహనదారులు జారిపడే ప్రమాదం ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురయ్యారు. అధికారుల నుంచి వెంటనే స్పందన లేకపోవడంతో గ్రామస్తులే సమస్య పరిష్కారానికి ముందుకొచ్చారు. యువకులు, పెద్దలు, స్థానిక ప్రజలు కలిసి చేతుల్లో పారలు, ఇనుపరాడ్లు, కర్రలు పట్టుకుని డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, ప్లాస్టిక్ కవర్లు, మట్టిని తొలగించారు. కాలువలకు అడ్డుగా ఉన్న చెత్తను బయటకు తీసి నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించారు. వర్షం కురుస్తూనే మురుగు నీటిలోకి దిగి కాలువలను శుభ్రం చేస్తూ గ్రామాన్ని కాపాడేందుకు చేసిన ప్రయత్నం అందరి ప్రశంసలను అందుకుంది. గ్రామస్తులు,స్థానికులు మాట్లాడుతూ.. ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి పునరావృతమవుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే డ్రైనేజీలను పూర్తిస్థాయిలో శుభ్రం చేయకపోవడం, కాలువల వెడల్పు తక్కువగా ఉండడం, క్రమం తప్పకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టకపోవడమే సమస్యకు ప్రధాన కారణమని ఆరోపిస్తున్నారు. గ్రామం అభివృద్ధి చెందుతున్నప్పటికీ డ్రైనేజీ వ్యవస్థ మాత్రం పాతదే ఉండడంతో ప్రతి భారీ వర్షానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమల సంఖ్య పెరిగి డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు, గర్భిణులు, వృద్ధులు ఆరోగ్యపరంగా ప్రమాదంలో పడే పరిస్థితులు నెలకొంటున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో కొన్ని ప్రాంతాల్లో కాలువలపై స్లాబులు లేకపోవడంతో చిన్నపిల్లలు ప్రమాదవశాత్తు కాలువల్లో పడిపోయే ప్రమాదం ఉందని గ్రామస్థులు పేర్కొంటున్నారు. రాత్రి వేళల్లో వీధి దీపాల వెలుతురు సరిగా లేకపోవడం వల్ల పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారుతోందని అంటున్నారు. వర్షపు నీరు, మురుగు నీరు కలిసిపోవడంతో రహదారుల పరిస్థితి మరింత దయనీయంగా మారింది. గ్రామపంచాయతీ అధికారులు, మండల అధికారులు, సంబంధిత ఇంజినీరింగ్ శాఖలు వెంటనే స్పందించి గ్రామంలోని అన్ని డ్రైనేజీలను యంత్రాలతో పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, రోడ్లపై నిలిచిన నీటిని తొలగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. వర్షాకాలం ముగిసే వరకు ప్రత్యేక పారిశుద్ధ్య బృందాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు డ్రైనేజీలను పర్యవేక్షించాలని కోరుతున్నారు. అదేవిధంగా సరండి గ్రామానికి శాశ్వత వరద నివారణ ప్రణాళిక రూపొందించాలని, అవసరమైన చోట్ల కొత్త డ్రైనేజీ కాలువలు నిర్మించాలని, పాత కాలువలను విస్తరించాలని, మురుగు నీటి పారుదల వ్యవస్థను ఆధునీకరించాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, ఆస్తులను కాపాడాలంటే తాత్కాలిక చర్యలు కాకుండా శాశ్వత పరిష్కారాలే మార్గమని వారు స్పష్టం చేస్తున్నారు.ప్రజలే స్వచ్ఛందంగా కాలువల్లోకి దిగి మురుగు నీటిని తొలగించడం ఒకవైపు వారి సామాజిక బాధ్యతను చాటుతుంటే, మరోవైపు గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థల నిర్వహణపై అధికార యంత్రాంగం మరింత అప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరాన్ని ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోంది.

# వైద్యం కోసం దాతల సహాయం కోరుతున్న బాధ్యత కుటుంబం

ఒక చిన్న సహాయం ఒక పేద మహిళ ప్రాణాన్ని కాపాడుతుంది"



**కేరమేరి జూలై 30(ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, కేరమేరి మండలం, ఝరి గ్రామా నికి చెందిన గౌత్రే భారతీ (భర్త: బాపు రావు) గత కొన్ని సంవత్సరాలుగా తీవ్ర మైన గుండె సమస్యతో బాధపడుతున్నారు. ఇటీవల ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు ప్రాథమిక చికిత్స అందించి, పరిస్థితి విషమంగా ఉండటంతో తక్షణమే లిహైదరాబాద్‌లోని ఆసుపత్రికి తీసుకెళ్లి గుండె ఆపరేషన్ హార్ట్ సర్జరీ చేయించాలని సూచించారు. ఆపరేషన్ ఆలస్యమైతే ప్రాణాలకే ప్రమాదమని హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌కు దాదాపు 5,00,000 (ఐదు లక్షల రూపాయలు)లిలి వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. అత్యంత నిరుపేద కుటుంబానికి చెందిన వీరు, ఇంత పెద్ద మొత్తంలో డబ్బు సమకూర్చుకోలేక తీవ్ర వేదన అనుభవిస్తున్నారు.ఆర్థిక సహాయం అందించడానికి వివరాలు: దయచేసి దాతలు, ఉదార మనస్కులు మీ వంతుగా ఎంతో కొంత ఆర్థిక సహాయం అందించి, ఈ నిరుపేద తల్లి ప్రాణాలను కాపాడాలని చేతులు జోడించి వేడుకుంటున్నాము.ఫోన్ ప్లే గోగూల్ నంబర్ 7032336901 ఖాతాదారుని పేరు:లి నాగోసే శ్రీకాంత్ రూపాయి అయినా, వందైనా మీ స్థోమత కొద్దీ సహాయం చేయండి. డబ్బులు సాయం చేయలేని వారు ఈ మెసేజ్‌ను మీ వాట్సాప్ గ్రూపులలో, షేర్ చేసి బాధితురాలికి అండగా నిలవాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాము

# 17 నుంచి భోగాపురం కమర్షియల్ సేవలు

**విజయనగరం :** భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభోత్సవాన్ని ఆగస్టు 1న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అధికారులు, కూటమి నేతలు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భోగాపురం విమానాశ్రయం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం చేస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో నిర్మిస్తున్న ఈ విమానాశ్రయం ప్రాంతీయ ఆర్థికాభివృద్ధి, పర్యాటకం, పారిశ్రామిక రంగాలకు కీలకంగా మారనుందని అధికారులు చెబుతున్నారు. ప్రారంభోత్సవంలో గిరిజన కళాకారుల ప్రత్యేక ప్రదర్శన ద్వారా గిన్నిస్ రికార్డు సాధించే ప్రయత్నాలు కూడా జరుగుతున్నాయి.ఇదిలా ఉండగా, శ్రీకాకుళం జిల్లాలోని ప్రజలు కూడా భోగాపురం విమానాశ్రయం ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎయిర్‌పోర్ట్ కార్యకలాపాలు సజావుగా సాగాలని కోరుతూ అరసవల్లి శ్రీ సూర్యనారాయణ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో సౌర హోమం, అష్ట దిగ్పాలకుల ఆవాహన, నవగ్రహ ఆవాహన వంటి కార్యక్రమాలు వారం రోజుల పాటు నిర్వహిస్తున్నారు.కేంద్ర పౌరవిమానయాన శాఖ తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఆగస్టు 17 నుంచి విశాఖపట్నం విమానాశ్రయం నుంచి షెడ్యూల్డ్ కమర్షియల్ విమానాల రాకపోకలు నిలిపివేయనున్నారు. ఈ నిర్ణయం 30 ఏళ్ల కాలానికి వర్తిస్తుందని పేర్కొంది. అయితే జాతీయ అత్యవసర పరిస్థితుల్లో మినహాయింపు ఉంటుందని తెలిపింది. విశాఖ విమానాశ్రయం నుంచి భారత వాయుసేన, సాయుధ దళాలు, పోలీసు విభాగాలకు చెందిన విమానాలు, ప్రభుత్వ అతిథుల విమానాలు, వీఐపీ, లీజ్ విమానాలు కొనసాగుతాయని కేంద్రం స్పష్టం చేసింది.

# భారీ వర్షాల నేపథ్యం లో ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు సెలవు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్త లు,తీసుకోవాలని సూచన

**ప్రజలకు సహాయం చేసేందుకు జిల్లా అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి అత్యవసర పరిస్థితు లను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచాం:బిబి జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశాం జిల్లా పాలన అధికారి, కె.హరిత:బి**

**జులై 30 సిర్పూర్ టి కానిస్టెన్సీ కరస్పాండ్ ప్రజాజ్యోతి:బి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లో ప్రస్తుతం నెలకొన్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని, విద్యార్థుల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుత తరుణంలో అవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుండి బయటకు రావద్దని సూచించారు. ప్రజలకు తక్షణ సహాయం అందించేందుకు కలెక్టరేట్‌లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నం. 8500844365 ఏర్పాటు చేయడం జరిగిందని అత్యవసర పరిస్థితు లలో ప్రజలు ఈ నంబర్‌ను సంప్రదించి సహాయం పొందాలని తెలిపారు. మొన్న రాత్రి నుండి కలుస్తా భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ కె హరిత ప్రజ లను అప్రమత్తం చేశారు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వట్టివాగు ప్రాజెక్ట్ కు భారీగా వరద నీరు వచ్చి చేరుతుందని అన్నారు. ప్రస్తుతం వట్టి వాగు లోకి 4,000 క్యూసె క్కుల ఇన్ఫ్లో వస్తుండగా రెండు వేల క్యూసె క్కుల నీటిని దిగు వకు (అవుట్ ఫ్లో) విడుదల వేయ డానికి నిం యించామని అన్నారు. వట్టివాగు పరివా హక లోతట్టు ప్రాంతాల ప్రజ లు ఎట్టి పరిస్థితుల్లోనూ వాగు లు,వంతె నలు దాటి ప్రయ త్నం చేయ వద్దని హెచ్చరించారు. అవస రమైతే తప్ప ఎవరు బయ టకు రావద్దని స్పష్టం చేశా రు. అత్యవసర పరిస్థి తుల్లో నైనా ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను సిద్ధంగా ఉంచామని ప్రజలకు సహాయం చేసేందుకు కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని అన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. జిల్లా అధికార యంత్రం అన్ని విధాల అప్రమత్తంగా ఉండి ప్రజలకు సహాయ సహకారాలు అందించా లని ఆదేశాలు జారీ చేశారు.




# అంగన్వాడీలోకి వరద నీరు.. చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకం

**వర్షాలకు జలమయమైన అంగన్వాడీ కేంద్రం.. నిత్యావసర సరుకులు తడిసి నష్టం.. వెంటనే నూతన భవనం నిర్మించాలని అధికారులకు గ్రామ పటేల్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘజి విజ్ఞప్తి:బిబి**

**జూలై 30,సిర్పూర్(టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:బి** కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచా యతీలోని అంగన్వాడీ కేంద్రం కురుస్తున్న ఎడతెరిపి వర్షాలకు దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటోంది. వర్షపు నీరు భవనంలోకి చేరడంతో అంగన్వాడీ కేంద్రం మొత్తం జలమ యమైంది. చిన్నారులు విద్యాభ్యాసం, ఆటపాటలు, పోషకాహార కార్యక్రమాలు నిర్వహించాల్సిన గది నీటితో నిండిపోవడంతో కేంద్రం పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. ప్రభుత్వ బాలల సంక్షేమ పథకాల అమలుకు కేంద్ర బిందువుగా ఉండాల్సిన అంగన్వాడీ, ప్రస్తుతం వరద నీటిలో మునిగిపోయి ఉండటం స్థానికులను తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. వర్షపు నీటిని స్థానిక అంగన్వాడీ ఆయమ్మ బిందెలతో ఎత్తిపోస్తున్న దృశ్యం గ్రామస్థుల హృదయాలను కలచివేసింది. చిన్నారులకు సేవలు అందించాల్సిన సిబ్బంది, నీరు తోడే పనిలో నిమగ్నం కావాల్సి రావడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని గ్రామస్థులు విమర్శిస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘజి మాట్లాడుతూ.. సరండి గ్రామ అంగన్వాడీ భవనం ఎన్నో ఏళ్లుగా శిథిలావస్థలో కొనసాగుతోందని, ప్రతి వర్షాకాలంలో ఇదే పరిస్థితి ఎదురవుతున్నప్పటికీ సంబంధిత అధికారులు శాశ్వత చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేకపోవడం బాధాకర మన్నారు. అంగన్వాడీ కేంద్రంలో నిల్వ ఉంచిన బియ్యం, పప్పులు, నూనె, ఉప్పు, పిల్లలకు అందించే పోషకాహార పదార్థాలు, గుడ్లు, వంట సామగ్రి, విద్యా బోధనకు ఉపయోగించే పుస్తకాలు, ఆట వస్తువులు, ఫర్నిచర్ తదితర సామగ్రి వర్షపు నీటికి తడిసి పాడయ్యే ప్రమాదం ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వ నిధులతో కొనుగోలు చేసిన సామగ్రి సరైన రక్షణ లేక నష్టపోవడం విచారకరమన్నారు. వర్షపు నీరు నిల్వ ఉండటంతో అంగన్వాడీ కేంద్రంలో తీవ్రమైన దుర్వాసన వస్తోందని, తేమ కారణంగా గోడలు బలహీనపడుతున్నాయని, నేల జారుడుగా మారి పిల్లలు కిందపడే ప్రమాదం ఉందని గ్రామస్థులు చెబుతున్నారు. గోడలలో తేమ పెరగడం వల్ల ఎప్పుడైనా ప్లాస్టర్ ఊడిపోయే అవకాశం ఉందని, పైక ప్పు లీకేజీలు మరింత ప్రమా దక˘రంగా మారాయని పేర్కొ న్నారు. అదేవిధంగా, వర్షపు నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు, ఈగలు, విషపురుగులు, పాము లు వంటి జీవులు అంగన్వాడీ కేంద్రంలోకి ప్రవేశించే ప్రమాదం ఉందని తెలిపారు. దీంతో డెంగ్యూ, మలేరియా, వైరల్ జ్వరాలు, చర్మవ్యాధులు వంటి అంటువ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులకు ప్రతిరోజూ అందించే వేడి భోజనం, గుడ్లు, పోషకాహారం పరిశు భ్రమైన వాతావరణంలో తయారు కావాల్సి ఉండగా, ప్రస్తుతం నీటితో నిండిన భవనంలో అలాంటి పరిస్థితులు లేకపోవడం బాలల ఆరోగ్యానికి ముప్పుగా మారిందని మేంఘజి పేర్కొన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలను అంగన్వాడీకి పంపేందుకు వెనుకంజ వేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం బాలల ఆరోగ్యం, పోషకాహారం, ప్రాథమిక విద్య కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, కానీ గ్రామీణ ప్రాంతాల్లో అంగన్వాడీ భవనాల పరిస్థితి మాత్రం అత్యంత దయనీయంగా ఉందని ఆయన విమర్శించారు. కాగితాలపై అభివృద్ధి చూపించడం కాకుండా, గ్రామాల్లోని వాస్తవ పరిస్థితులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అంగన్వాడీ భవనం చుట్టూ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వల్ల వర్షపు నీరు నేరుగా భవనంలోకి ప్రవహిస్తోందని గ్రామస్థులు తెలిపారు. వెంటనే డ్రైనేజీ కాలువలు నిర్మించడం, భవనం స్థాయిని ఎత్తు చేయడం, వర్షపు నీరు చేరకుండా రక్షణ గోడ ఏర్పాటు చేయడం వంటి శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామ పటేల్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొట్రాంగే మేంఘజి మాట్లాడుతూ..చిన్నారుల భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు. అధికారులు వెంటనే అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పరిస్థితిని పరిశీలించాలి. దెబ్బతిన్న నిత్యావసర సరుకులను వెంటనే భర్తీ చేయాలి. అత్యవసర నిధులు మంజూరు చేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టడంతో పాటు, శాశ్వత పరిష్కారంగా అన్ని సౌకర్యాలతో కూడిన నూతన అంగన్వాడీ భవనాన్ని నిర్మించాలి అని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐసీడీఎస్ అధికారులు, మండల అభివృద్ధి అధికారులు, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక సమర్పించాలని, భవనం నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. పిల్లల భవిష్...



# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఉల్లిపిట్ట,డోర్లి వంతెన పై నుండి ప్రవహిస్తున్న నీరు,రాకపోకలకు ప్రజలకు తీవ్ర ఇబ్బందులు

అత్యవసర పరిస్థితి లో కనీసం అంబులెన్స్ కూడ రాని పరిస్థితి ప్రాణాలు పోవల్సిందేన డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టికానంద్




**జూలై 30,సిర్పూర్ (టి) కానిస్టెన్సీ కరస్పాండెంట్ ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలతో ఉదయం 8 గంటల నుండి ఉల్లిపిట్టడోర్లి వంతెన పైనుండి ఎక్కువ మోతాదులో నీరు ప్రవహిస్తుంది రాకపోకలకు తీవ్ర ఇబ్బంది కలిగిస్తుంది నిత్యం జిల్లా కేంద్రానికి పనులు నిమిత్తము వందల మంది ప్రజలు విద్యార్థులు వెళ్తుంటారు అత్యవసర పరిస్థితులు కనీసం అంబులెన్స్ కూడా రాణి పరిస్థితి దాపురించిందని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్ అన్నారు.తిర్యణి నుండి జిల్లా కేంద్రానికి వెళ్ళ డానికి ఉల్లిపిట్టడోర్లి వంతెనయే ప్రధాన రహదారి మార్గమని అన్నారు.ఈ వంతెన గత 5 సంవత్సరాల నుండి ఇదే పరిస్థితి దాపురించిందని అన్నారు.జిల్లా అధికారులు అదే విధంగా ప్రజా ప్రతి నిధులు నిత్యం ఈవంతెన పై నుండి వెళ్తుంటారు కాని పటించుకొని పాపన పోలేదని,అధికారులు ప్రజా ప్రతినిధులు అదేవిధంగా సింగరేణి అధికారులు స్పందించి నూతన హైలెవల్ వంతెన నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు టీకానంద్ డిమాండ్ చేశారు.ప్రజల ప్రాణా లను కాపడలని కోరారు ఈ కార్యక్రమంలో డోర్లి ఉల్లిపిట్ట గ్రామస్థులు సంబయ్య, శ్రీను, నవిన్ శేఖర్, నితిన్, పాల్గొన్నారు.

## ఎర్రమిర్చికి ఊహించని ధర

**గుంటూరు :** మిర్చి పంటను సాగు చేయడం కత్తి మీద సామే. ఏ మాత్రం తేడా వచ్చినా పంటంతా తెగుళ్లే. ఒకవేళ తెగుళ్ల నుంచి కాపాడుకున్నా నాణ్యమైన దిగుబడి రాదు. సరే ఆ వచ్చిన పంటకు గిట్టుబాటు ధర కూడా ఉండదు. దళారులు ఎంత చెప్తే అంతకి ఇచ్చి వెళ్తుంటారు. కానీ ఇక్కడో రైతు బయ్యర్లకే దిమ్మతిరిగే షాక్ ఇచ్చాడు. నెంబర్ వన్ నాటు రకాన్ని సాగు చేసి ఎర్రబంగారంలా మెరిసే మిర్చిని సాగు చేశాడు. రూ. 32 వేలు పలికినా ఇవ్వకుండా రూ. 40 వేల గిట్టుబాటు ధర లభిస్తుందని ఆశిస్తున్నాడు.రైతు వేసిన పంట ఊహించిన దాని కంటే ఎక్కువ ధర పలికిందంటే ఆ రైతు పంట పండినట్టే. ఇక్కడ కూడా ఓ రైతు ఎర్రబంగారం సాగు చేశాడు. గుంటూరు మిర్చి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. మిర్చే కాదు ధర కూడా ఘాటెక్కింది. టాప్ క్వాలిటీ రావడంతో దళారులు ఆ పంట కోసం ఎగబడుతున్నారు. క్వింటాకు రూ. 32 వేలు ఇస్తామని ముందుకొస్తున్నా.. ఇంకాస్త ఎక్కువ ధర పలుకుతుందన్న ధీమాతో ఆ రైతు విక్రయించడం లేదు.గుంటూరు జిల్లా ప్రత్తిపాడు మండలం తిక్కిరెడ్డిపాలేనికి చెందిన రైతు చిట్టినేని అమర్‌నాథ్ నాటు రకం సూపర్ 10 డీలక్స్ మిర్చిని నాలుగు ఎకరాల్లో సాగు చేశాడు. ఎకరాకు 20 క్వింటాళ్ల చొప్పున 80 క్వింటాళ్ల దిగుబడి వచ్చింది. ఈ ఏడాది జనవరిలో తొలి కాపు రాగా.. ధర పెద్దగా లేకపోవడంతో కోల్డ్‌స్టోరేజ్‌లో పంటను నిల్వ చేశాడు.ఇటీవల కొద్ది కాలంగా గుంటూరు మిర్చి యార్డ్‌లో ధరలు

# సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల లో పాముకాటు వార్తలు అవాస్తవం విద్యార్థులు క్షేమం

ప్రిన్సిపల్ కూర్మ రాజేందర్




**మంచిర్యాల, 30 జులై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా పరిధిలోని సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులను పాముకాటు వేయలేదని, వివిధ పత్రికలు, టెలివిజన్ ఛానళ్లు, సోషల్ మీడియాలో ప్రసారమైన వార్తలు పూర్తిగా అవాస్తవమని కళాశాల ప్రిన్సిపల్ కూర్మ రాజేందర్ గురువారం స్పష్టం చేశారు. బుధవారం కళాశాల విద్యార్థులు మెస్‌కు వెళ్తున్న సమయంలో వారి సమీపంలో ఓ పాము వెళ్లడంతో వారు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారని, అయితే, విద్యార్థులు పాముకాటుకు గురికాకపోయినప్పటికీ, ఎలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు, ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా మాత్రమే వారిని ఆసుపత్రికి తరలించినట్లు ఆయన తెలిపారు. ముందుగా విద్యార్థులను మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి వైద్యుల పరిశీలనలో ఉంచినట్లు తెలిపారు. అనంతరం మరింత వైద్య పరీక్షలు, నిపుణుల సలహా కోసం వరంగల్ ఎంజీఎం ఆసుపత్రికి తరలించామని వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో వైద్యులు నిర్వహించిన అన్ని పరీక్షల్లో వారికి పాము కాటు వేయలేదని స్పష్టంగా నిర్ధారణ అయినట్లు తెలిపారు .అయినప్పటికీ, విద్యార్థులు భయాందోళనకు గురైన నేపథ్యంలో వారికి మనోధైర్యం కల్పించడం, పూర్తి వైద్య పర్యవేక్షణ అందించడం, ఎలాంటి అనుమానాలకు తావు లేకుండా చూడడం అనే సదుద్దేశ్యంతోనే ఆసుపత్రిలో ఉంచినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి కొన్ని పత్రికలు, టెలివిజన్ ఛానళ్లు, సోషల్ మీడియాలో విద్యార్థులు పాముకాటుకు గురయ్యారని, వారి పరిస్థితి విషమంగా ఉందంటూ అసత్య వార్తలు, నిరాధార ప్రచారాలు జరగడం దురదృష్టకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాస్తవాలను నిర్ధారించకుండా ఇలాంటి వార్తలు ప్రచారం చేయడం వల్ల విద్యార్థుల కుటుంబ సభ్యులు, బంధువులు, ప్రజల్లో అనవసర ఆందోళన నెలకొంటుందన్నారు. కాగా, విద్యార్థులు యశ్వంత్, రెహాన్‌ల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు పాము కాటు వేయలేదని స్పష్టం చేశారు. తమ పిల్లల ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ చూపి, వెంటనే ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్య పరీక్షలు నిర్వహించి, అన్ని విధాలుగా సహకరించిన సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల యాజమాన్యానికి, వైద్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్యం పూర్తిగా నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని కళాశాల యాజమాన్యం వెల్లడించింది. ప్రజలు, తల్లిదండ్రులు సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను నమ్మకుండా, అధికారిక సమాచారం మాత్రమే విశ్వసించాలని కళాశాల ప్రిన్సిపల్ కూర్మ రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

# మంచిర్యాలలో భారీ వర్షం వల్ల ఇరువైపులా తాకుతూ నిండుగా పారుతున్న రాళ్లవాగు





స్థానిక ప్రజలకు దడ పుట్టిస్తున్న మంచిర్యాల రాళ్లవాగు నీటి ప్రవాహం

**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** గత రెండు మూడు రోజులుగా మంచిర్యాల జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. గురువారం కూడా జిల్లావ్యాప్తంగా భారీ వర్షం కురవడంతో మంచిర్యాల పట్టణంలోని రాళ్లవాగు ఉప్పొంగి ఉధృతంగా నిండుగా ప్రవహిస్తోంది. వాగు ప్రవాహం గంట గంటకూ పెరుగుతూ "తగ్గేదేలే" అన్నట్లుగా పరవళ్లు తొక్కుతుండటంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. రాళ్లవాగు ఉగ్రరూపాన్ని చూసేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివస్తుండగా, ప్రవాహం తీవ్రతను చూసిన వారు బెంబేలెత్తిపోతున్నారు. వాగు పరివాహక ప్రాంతాలు, లోతట్టు కాలనీల ప్రజలు ముంపు భయంతో అప్రమత్తంగా గడుపుతున్నారు. వర్షాలు కొనసాగితే నీటి మట్టం మరింత పెరిగే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, రెవెన్యూ, పోలీసు, అగ్నిమాపక శాఖల సిబ్బంది పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజల భద్రతకు అన్ని రకాల చర్యలు చేపడు తున్నారు. ప్రమాదకర ప్రాంతాల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, వాగు వద్దకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేస్తున్నారు.



అత్యవసరం అయితే తప్ప ఎవరూ వాగులు, వంకలు దాటేందుకు ప్రయత్నించవద్దని అధికారులు సూచిస్తున్నారు. రాళ్లవాగు ఉప్పొంగి ప్రవహిస్తున్న దృశ్యాలు ఒకవైపు ప్రకృతి వైభవాన్ని ఆవిష్కరిస్తుండగా, మరోవైపు ఆ ఉగ్రరూపం చూసిన వారికి దడ పుట్టిస్తోంది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అసమర్థత ప్రదర్శిస్తున్న బీసీ సంఘాల నాయకులు

**పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బీసీ రిజర్వేషన్ల కోసం ఉద్యమాలను ఉధృతం చేయాలి**

**తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య**

**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం జాతీయ, రాష్ట్ర స్థాయి బీసీ సంఘాలు ఐక్యంగా కార్యక్రమాలు చేపట్టి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది శ్రీమతి పేరం అలేఖ్య కోరారు. ఆమె గురువారం విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ, ప్రతి ఏడాది జరిగే బడ్జెట్, వర్షాకాల, శీతాకాల పార్లమెంట్ సమావేశాల సందర్భంగా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం వివిధ బీసీ సంఘాలు నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చాయని తెలిపారు. అయితే ఈసారి జూలై 20 నుంచి ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల సందర్భంగా జాతీయ, రాష్ట్ర స్థాయి బీసీ సంఘాలు ఆశించిన స్థాయిలో ఉద్యమాలు చేపట్టకపోవడం దేశంలోని 80 కోట్ల బీసీ సమాజానికి తీవ్ర నిరాశ కలిగించిందన్నారు. గత దశాబ్ద కాలంగా ఆర్. కృష్ణయ్య, జాజుల శ్రీనివాస్ గౌడ్, దాసు సురేష్, మాజీ ఐఏఎస్ చిరంజీవులు, అల్ల రామకృష్ణ, జక్కని సంజయ్ కుమార్ తదితరుల ఆధ్వర్యంలోని బీసీ సంఘాలు ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాల సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి బీసీ రిజర్వేషన్ల అంశంపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి కృషి చేశాయని గుర్తు చేశారు. అయితే ఈ పార్లమెంట్ సమావేశాల సందర్భంగా అలాంటి కార్యక్రమాలు లేకపోవడం ఉద్యమానికి తీవ్ర దెబ్బగా మారిందని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 80 సంవత్సరాలు గడిచినా బీసీ వర్గాలకు తగిన రిజర్వేషన్లు పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం బాధాకరమని, బీసీ రిజర్వేషన్ల సాధన ఉద్యమం చల్లబడడం 80 కోట్ల బీసీ సమాజ ఆశలపై శరాఘాతంలా మారిందని అలేఖ్య తెలిపారు .బీసీ సంఘాల నాయకత్వం ఈ పరిస్థితిని ఆత్మపరిశీలన చేసుకోవాలని, ఉద్యమాన్ని మధ్యలో వదిలేయడం వల్ల సమాజానికి తప్పుడు సంకేతాలు వెళ్తాయని అన్నారు. గత దశాబ్ద కాలంగా విషారధన్ మహారాజ్ నాయకత్వంలోని సంఘం పాదయాత్రలు, ప్రజా ఉద్యమాలతో నిరంతరం పోరాటాన్ని కొనసాగిస్తోందని తెలిపారు. ఒక్కో సంఘం విడివిడిగా కాకుండా అన్ని జాతీయ, రాష్ట్ర స్థాయి బీసీ సంఘాలు ఒకే వేదికపైకి వచ్చి సమిష్టిగా బీసీ రిజర్వేషన్ల సాధన కోసం పోరాడాలని అలేఖ్య పిలుపునిచ్చారు. ఐక్యతతో ఉద్యమాన్ని బలోపేతం చేయడం ద్వారానే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయని, ఇప్పటికైనా అన్ని బీసీ సంఘాలు తమ వైఖరిని సవరించుకుని సమన్వయంతో ఉద్యమ కార్యాచరణ చేపట్టాలని ఆమె కోరారు.

## బుడగజంగాల కాలనీవాసులను సురక్షిత ప్రాంతానికి తరలింపు



**జన్నారం,జూలై30(ప్రజాజ్యోతి)** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సమీపంలో ఉన్న వాగు ఉప్పొంగడంతో ప్రక్కనే ఉన్న బుడగజంగాల కాలనీలోని ఇళ్లల్లకు వరదనీరు చేరడంతో ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు పూనకల్ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్, తాసిల్దార్ బక్కయ్య, ఎంపీడీవో ఉమర్ షరీఫ్, పంచాయతీ కార్యదర్శి రాహుల్ గుప్తా,ఉప సర్పంచ్ అప్పాల జలపతి మరియు వార్డు సభ్యులు శ్రీకాంత్ రెడ్డి,మోసిన్ ఖాన్,పిల్లి మల్లయ్య,రజాక్, అంజన్న, లు కలిసి బుడగ జంగాల కాలనీవాసులను సమీపంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలకు తరలించారు.అంతే కాకుండా జలమ యమైన శ్రీలంక కాలనీ తో పాటు పలు కాలనీలను సంద ర్శించారు.

## కడెం వరదల ప్రభావం.. గురువారం సాయంత్రం 7.30 గంటలకు ఎల్లంపల్లి ప్రాజెక్ట్ గేట్లు ఎత్తివేత

**లక్ష క్యూసెక్కుల ప్రవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇరిగేషన్ శాఖ హెచ్చరిక**




**మంచిర్యాల, 30, జూలై (ప్రజా జ్యోతి):** కడెం ప్రాజెక్టు నుంచి వరద నీటిని విడుదల చేయడంతో పాటు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఈరోజు (గురువారం) సాయంత్రం 7.30 గంటలకు ఎల్లంపల్లి (శ్రీపాద ఎల్లంపల్లి) ప్రాజెక్ట్ గేట్లను ఎత్తి లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉందని ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపారు. దీంతో గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఒక్కసారిగా పెరిగే అవకాశం ఉన్నందున, నది దిగువ ప్రాంతాలకు ఎవరూ వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. ముఖ్యంగా చేపల వేటకు వెళ్లే మత్స్యకారులు, పశువులు, గొర్రెలను మేపేందుకు వెళ్లే గొర్రెల కాపరులు, రైతులు, నది ఒడ్డున సంచరించే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అధికారుల సూచనలను తప్పనిసరిగా పాటించాలని, ప్రాణాలకు ప్రమాదం కలిగించే విధంగా నదీ పరివాహక ప్రాంతాల్లోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఇరిగేషన్ విభాగం నం.7, రామగుండం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## గోదావరి ఒడ్డున అప్రమత్తం

**ఎల్లంజపల్లి గేట్లు ఎత్తనున్న నేపథ్యంలో పోలీసుల హెచ్చరిక**




**జైపూర్, జూలై 30: ప్రజా జ్యోతి** ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలు కడెం ప్రాజెక్టు నుంచి వరద నీటి విడుదలతో గోదావరిలో వరద ఉధృతి మరింత పెరిగే పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు 7.30 గంటల ప్రాంతంలో ఎత్తి లక్ష క్యూసెక్కులకు పైగా నీటిని దిగువకు విడుదల చేసే అవకాశం ఉందని జైపూర్ ఎస్సై భూమేష్ తెలిపారు. దీంతో గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో నివసించే ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా నదిలో చేపల వేటకు వెళ్లేవారు, వ్యవసాయ పనుల కోసం నది ఒడ్డుకు వెళ్లే రైతులు, పశువులు, గొర్రెలను మేపేందుకు వెళ్లే కాపరులు ఎట్టి పరిస్థితుల్లోనూ గోదావరి పరివాహక ప్రాంతాలకు వెళ్లవద్దని స్పష్టం చేశారు. ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని సూచించారు. జైపూర్ మండలంలోని ఇందారం, టేకుమట్ల, శెట్‌పల్లి, కుందారం, కిష్టాపూర్, బెజ్జాల తదితర గోదావరి దిగువ గ్రామాల ప్రజలు ప్రత్యేక అప్రమత్తతతో ఉండాలని ఎస్సై పేర్కొన్నారు. గ్రామాల్లోని సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు వెంటనే డప్పు చాటింపు నిర్వహించి ప్రతి ఇంటికి వరద హెచ్చరిక చేరేలా చర్యలు తీసుకోవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది. అత్యవసర పరిస్థితుల్లో అధికారులు, పోలీసు సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని, వరద ప్రవాహం పూర్తిగా తగ్గే వరకు నది ఒడ్డుకు వెళ్లకుండా ఉండాలని ఎస్సై ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రాణ భద్రతే మొదటి ప్రాధాన్యం ఒక్క నిర్లక్ష్యం ప్రాణాపాయానికి దారితీయొచ్చు అంటూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి యాజమాన్యం కట్టుబడి ఉంది



శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్



**గుర్తింపు సంఘం ప్రతినిధులతో జీఎం మునిగంటి శ్రీనివాస్ సమీక్ష**

**సమస్యల పరిష్కారానికి చర్యలు**

**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ శ్రీరాంపూర్ ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో గురువారం ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ) ప్రతినిధులతో స్ట్రక్చర్ కమిటీ సమావేశంను గురువారం నిర్వహించారు. సమావేశంలో ముందుగా జూన్ నెల స్ట్రక్చర్ కమిటీలో గుర్తింపు సంఘం ప్రతినిధులు యాజమాన్యం దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై చేపట్టిన చర్యలను సమీక్షించారు. గత సమావేశంలో లేవనెత్తిన అంశాల్లో ఏరియా పరిధిలో పరిష్కరించదగిన సమస్యలను దాదాపు పూర్తిచేసినట్లు జీఎం మునిగంటి శ్రీనివాస్ తెలిపారు. కార్పొరేట్ పరిధిలో ఉన్న అంశాలు, ఇతర అనుమతులు అవసరమైన పనులను కూడా త్వరలోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం జూలై నెల స్ట్రక్చర్ కమిటీ సమావేశంలో ఏరియా పరిధిలోని వివిధ గనుల్లో ఉద్యోగుల సంక్షేమం, భద్రత, మౌలిక సదుపాయాలకు సంబంధించిన పలు అంశాలను గుర్తింపు సంఘం ప్రతినిధులు జీఎం దృష్టికి తీసుకువచ్చారు. అన్ని గనులు, పని ప్రదేశాల్లో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధనకు అవసరమైన పనిముట్లు, యంత్రాల సమీకరణ, ఉద్యోగుల కోసం రెస్ట్ హాల్స్ ఏర్పాటు, వివిధ గనుల్లో అవసరమైన సౌకర్యాల కల్పన, ఉద్యోగుల నివాస కాలనీల్లో కోతుల బెడద నివారణ, వీధిదీపాల ఏర్పాటు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను సమర్పించారు. ఈ సందర్భంగా జీఎం మునిగంటి శ్రీనివాస్ మాట్లాడుతూ, గుర్తింపు సంఘం ప్రతినిధులు ప్రస్తావించిన అన్ని సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు యాజమాన్యం కట్టుబడి ఉందన్నారు. ఉద్యోగుల సంక్షేమానికి సింగరేణి సంస్థ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, వారి సౌకర్యార్థం అవసరమైన అన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసేందుకు సంస్థ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులు, కార్మిక సంఘాలు రక్షణకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తూ నాణ్యమైన ఉత్పత్తి ద్వారా సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు సంఘం శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా, ఎస్ఓ టు జీఎం కృష్ణప్రసాద్, ఏరియా ఇంజనీర్ సురేష్, డీజీఎం (పర్సనల్) ఎస్. అనిల్ కుమార్, ఎస్ఆర్‌పీ ఓసీపీ ప్రాజెక్టు అధికారి సీహెచ్. వెంకటేశ్వర్లు, ఆర్కే గ్రూప్ ఏజెంట్ ఎన్. శ్రీధర్, ఎస్ఆర్‌పీ గ్రూప్ ఏజెంట్ రవికుమార్, డీజీఎం (ఐఈడీ) రాజన్న, డీజీఎం (వర్క్‌షాప్) కృష్ణారెడ్డి, డీజీఎం (స్టోర్స్) మల్లయ్య, డీజీఎం (సివిల్) ఆనంద్ కుమార్, డిప్యూటీ సీఎంఓ రమేష్ బాబు, ఏరియా సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, సీనియర్ పీఓ ప్రశాంత్, ఇతర అధికారులు, గుర్తింపు సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా వర్షాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మంచిర్యాల జిల్లా ప్రజావాణి జన చైతన్య డెవలప్మెంట్ సొసైటీ విజ్ఞప్తి**




**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** మంచిర్యాల జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని మంచిర్యాల జిల్లా ప్రజావాణి జన చైతన్య డెవలప్మెంట్ సొసైటీ విజ్ఞప్తి చేసింది. జిల్లాలోని లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలు పరిస్థితులను నిరంతరం గమనిస్తూ అవసరమైతే ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించింది. వాగులు, వంకలు, కాల్వలు, చెరువులు, నదులు వరద నీటితో ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉన్నందున వాటిని దాటే ప్రయత్నం చేయవద్దని, నీటి ప్రవాహాల సమీపానికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరింది. భారీ వర్షాల కారణంగా రహదారులపై గుంతలు, నీటి నిల్వలు కనిపించకుండా ఉండే అవకాశం ఉన్నందున వాహనదారులు అత్యంత అప్రమత్తంగా ఉండి నెమ్మదిగా వాహనాలు నడపాలని సూచించింది. ముఖ్యంగా రాత్రి వేళల్లో అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిదని ,శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసిస్తున్న కుటుంబాలు ఎలాంటి నిర్లక్ష్యం చేయకుండా సురక్షిత ప్రాంతాలకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని, చిన్నారులు, వృద్ధులు, గర్భిణులు, అనారోగ్యంతో ఉన్నవారి భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపింది. వర్షాకాలంలో ప్రజలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, తాగునీటిని బాగా మరిగించి చల్లార్చిన తర్వాత మాత్రమే వినియోగించాలని, పరిశుభ్రమైన మరియు వేడి ఆహారాన్ని తీసుకోవాలని సూచించింది. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా సీజనల్ వ్యాధులను నివారించవచ్చని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు ఒకరికొకరు సహకరించుకుంటూ స్థానిక అధికారులు, విపత్తు నిర్వహణ సిబ్బంది సూచనలను తప్పనిసరిగా పాటించాలని సొసైటీ విజ్ఞప్తి చేసింది. "ప్రజల భద్రతే మా ప్రధాన బాధ్యత. ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, సురక్షితంగా ఉండండి" అని ప్రజావాణి జన చైతన్య డెవలప్మెంట్ సొసైటీ పిలుపునిచ్చింది.

# మంచిర్యాల జిల్లాలో విస్తారంగా వర్షాలు..

**టాపల్‌పూర్‌లో అత్యధికంగా 109.3 మి.మీ నమోదు**




**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** తెలంగాణ డెవలప్‌మెంట్ ప్లానింగ్ సొసైటీ (టి జి డి పి ఎస్ ) ఆధ్వర్యంలోని రియల్‌టైమ్ ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల (ఈ డబ్లు ఎస్ ) ద్వారా గురువారం ఉదయం 8:30 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు నమోదైన తాత్కాలిక వర్షపాత గణాంకాల ప్రకారం మంచిర్యాల జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి.వివరాలు ఇలా ఉన్నాయి. జన్నారం మండలం టాపల్‌పూర్‌లో జిల్లాలోనే అత్యధికంగా 109.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. మందమర్రి మండలం సోలార్ పవర్ ప్లాంట్ (పాలచెట్టు సమీపం)లో 74.8 మి.మీ, నెన్నెలలో 69.5 మి.మీ, కాసిపేట మండలం కొండాపూర్‌లో 68.8 మి.మీ, జైపూర్‌లో 68.8 మి.మీ వర్షపాతం నమోదైంది. జన్నారంలో 59.8 మి.మీ, జైపూర్ ఎస్టీపీపీలో 59.5 మి.మీ, హాజీపూర్ మండలం ర్యాలిలో 58.8 మి.మీ, కన్నెపల్లి మండలం జంకాపూర్‌లో 58.5 మి.మీ, హాజీపూర్‌లో 58.0 మి.మీ, భీమినిలో 55.8 మి.మీ, నస్పూర్‌లో 55.0 మి.మీ, బెల్లంపల్లిలో 50.5 మి.మీ, లక్సెట్టిపేట మండలం శాంతాపూర్‌లో 48.8 మి.మీ, శ్రీరాంపూర్ జీఎం కార్యాలయం పరిసరాల్లో 48.8 మి.మీ, పాత మంచిర్యాలలో 48.0 మి.మీ, జైపూర్ మండలం కుందారంలో 44.0 మి.మీ, వేమన్‌పల్లి మండలం నీల్వాయిలో 42.0 మి.మీ, చెన్నూరులో 37.5 మి.మీ, కోటపల్లి మండలం దేవులవాడలో 36.0 మి.మీ, భీమారంలో 23.5 మి.మీ, కోటపల్లి మండలం కొల్లూరులో 14.8 మి.మీ వర్షపాతం నమోదైంది. అయితే దండేపల్లి మండలం లింగాపూర్, కోటపల్లి మండల కేంద్రం, వెల్గనూర్, తాండూర్, చెన్నూరు మండలం కొమ్మెర, మందమర్రి మండలం అందుగులపేట, కన్నెపల్లి మండల కేంద్రంలో ఈ సమయానికి వర్షపాతం నమోదు కాలేదు. జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 23.6 డిగ్రీల సెల్సియస్ నుంచి 25.0 డిగ్రీల సెల్సియస్ మధ్య, గరిష్ఠ ఉష్ణోగ్రతలు 24.2 డిగ్రీల సెల్సియస్ నుంచి 25.8 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయి. ఈ వివరాలు ఆటోమేటిక్ వెదర్ స్టేషన్ల ద్వారా సేకరించిన తాత్కాలిక (ప్రొవిజనల్) గణాంకాలు మాత్రమేనని, తుది గణాంకాల్లో స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉందని మంచిర్యాల జిల్లా అధికారులు తెలిపారు.

## భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖలు అప్రమత్తం

**వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాలు**








**మంచిర్యాల, 30, జూలై (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో అన్ని జిల్లాల యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశించారు. గురువారం హైదరాబాద్ నుంచి డీజీపీ సి.వి. ఆనంద్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో వర్ష పరిస్థితులు, చేపట్టాల్సిన చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సంజయ్ జాజు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో 24ఐ7 కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేసి పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్ర విపత్తు స్పందన దళం (ఎస్‌డీఆర్‌ఎఫ్), జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డీఆర్‌ఎఫ్) బృందాలను వరద ప్రభావిత జిల్లాల్లో ఇప్పటికే మోహరించామని తెలిపారు. సమాచార వ్యవస్థలు, కమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, కూలిపోయే ప్రమాదం ఉన్న పాత భవనాలను గుర్తించి అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం కొనసాగిస్తూ జలాశయాలు, వాగులు, చెరువుల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందస్తుగా సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, రహదారుల పరిస్థితిని పరిశీలిస్తూ రాకపోకలకు అంతరాయం కలగకుండా చర్యలు చేపట్టాలని, అత్యవసర పరిస్థితులకు అనుగుణంగా ర్యాపిడ్ యాక్షన్ ప్లాన్ సిద్ధంగా ఉంచాలని తెలిపారు. పోలీసు శాఖతో కలిసి సంయుక్త తనిఖీలు నిర్వహిస్తూ "జీరో క్యాజువాలిటీస్" లక్ష్యంగా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు. రాష్ట్ర డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ జిల్లా పోలీసు అధికారులు తప్పనిసరిగా స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ)ను అనుసరించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 12 ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలను మోహరించామని, అవసరమైన చోట ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాలను గుర్తించి రక్షణ చర్యలు చేపట్టామని తెలిపారు. జిల్లాకు కేటాయించిన ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ బృందాలతో సమన్వయం చేస్తూ సహాయక చర్యలు కొనసాగిస్తున్నామని తెలిపారు . వాగులు, నదులు, కల్వర్టుల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి ప్రజలు ప్రమాదకర ప్రాంతాలకు వెళ్లకుండా నిఘా నిర్వహిస్తున్నామని, లోతట్టు ప్రాంతాలు, శిథిలావస్థలో ఉన్న భవనాల ప్రజల కోసం పునరావాస కేంద్రాలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీపీ ఎ. భాస్కర్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బొగ్గు పెన్షనర్ల సమస్యలపై కేంద్రానికి కోల్ ఎంప్లాయీస్ ఫోరం ప్రతినిధుల వినతి

**కనీస పెన్షన్ 10 వేలకు పెంపుతో పాటు ఐదు ప్రధాన సమస్యలను పరిష్కరించాలి**



**మంచిర్యాల, 30, జూలై (ప్రజా జ్యోతి):** బొగ్గు రంగ పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కోల్ ఎంప్లాయీస్ ఫోరం కేంద్ర ప్రభుత్వ అత్యున్నత స్థాయిలో తన ప్రయత్నాలను మరింత వేగవంతం చేసింది. ఈ నెల 27 నుంచి 29 వరకు ఫోరం ప్రతినిధి బృందం కేంద్ర బొగ్గు , గనుల మంత్రి, సహాయ మంత్రి, బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శి, ప్రధానమంత్రి కార్యాలయం అధికారులను కలిసి ప్రతినిధులు వినతిపత్రాలు సమర్పించారు . ఈ సందర్భంగా బొగ్గు పెన్షనర్ల సమస్యల పరి ష్కారానికి సంబంధించి ఐదు ప్రధాన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి వారు తీసుకెళ్లారు. కనీస నెలవారీ పెన్షన్‌ను 10 వేలకు పెంచాలని, ప్రస్తుతం చెల్లిస్తున్న పెన్షన్‌కు ఇండస్ట్రియల్ డీఏ అమలు చేయాలని, నిలిపివేసిన 43 వేలకుపైగా పెన్షనర్ల పెన్షన్లను వెంటనే పునరుద్ధరించాలని, మూడు వేలకుపైగా వితంతు పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న నెలకు వెయ్యి రూపాయలను చెల్లింపులను తక్షణమే ప్రారంభించాలని, పెండింగ్‌లో ఉన్న వితంతు పెన్షన్ దరఖాస్తులను అత్యవసరంగా పరిష్కరించాలని కోరారు. బొగ్గు మంత్రిత్వ శాఖ అదనపు కార్యదర్శితో జరిగిన సమావేశంలో 2026 మే 15న జారీ చేసిన గెజిట్ నోటిఫికేషన్ అమల్లో ఉన్నప్పటికీ వితంతు పెన్షనర్లకు చెల్లింపులు జరగకపోవడంపై ఫోరం తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. దీనిపై సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేస్తామని, అలాగే కనీస పెన్షన్ పెంపు, ఇండస్ట్రియల్ డీఏ అమలు అంశాలను సానుకూలంగా పరిశీలిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు ఫోరం ప్రతినిధులు వివరించారు .పెరుగుతున్న ధరల నేపథ్యంలో బొగ్గు పెన్షనర్లకు గౌరవప్రదమైన జీవనం కల్పించేలా కేంద్ర ప్రభుత్వం తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని కోల్ ఎంప్లాయీస్ ఫోరం విజ్ఞప్తి చేసింది. పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లు నెరవేరే వరకు తమ పోరాటం కొనసాగుతుందని ఫోరం ప్రతినిధులు స్పష్టం చేశారు.

## జాతీయ స్థాయిలో నస్పూర్ కరాటే విద్యార్థుల సత్తా

**ఆల్ ఇండియా జెన్ షిటోరియో కరాటే ఛాంపియన్‌షిప్‌లో పతకాల పంట**



**జైపూర్ జూలై 30 (ప్రజా జ్యోతి** మంచిర్యాలకు చెందిన విద్యార్థులు క్రీడపై అద్భుత ప్రతిభ కనబరిచి పథకాలను సాధించారు.కర్ణాటక రాష్ట్రంలోని మైసూరులో జూలై 25, 26 తేదీల్లో నిర్వహించిన ఆల్ ఇండియా జెన్ షిటోరియో కరాటే–దూ ఛాంపియన్‌షిప్లో మంచిర్యాల జిల్లా నస్పూర్‌కు చెందిన జెన్ షిటోరియో కరాటే విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పతకాలతో మెరిశారు. కటాస్ అండర్–14 విభాగంలో ఆరాధ్య స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా, అశ్వితేజ వరునిక వెండి పతకాలు సాధించి రాష్ట్రానికి, జిల్లాకు మంచి పేరు తీసుకొచ్చారని కోచ్ మౌనిక తెలిపారు.జాతీయ స్థాయిలో విజయం సాధించిన విద్యార్థులను మంచిర్యాల జిల్లా జెన్ షిటోరియో సీనియర్ మాస్టర్ మాటూరి శివమహేష్, జెన్ షిటోరియో తెలంగాణ స్టైల్ చీఫ్ ఆవుల రాజనర్సు అభినందించారు. భవిష్యత్తులో కూడా మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఈ విజయంపై తల్లిదండ్రులు, క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేశారు.